నవతెలంగాణ

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం 08 జులై 2023



ఘనంగా గరిబ్ షావలి ఉర్సు ఉత్సవాలు

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారం గరిబ్ షావలి దర్గా ఉర్స్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. జిన్నారం గ్రామపంచాయతీ పాలకవర్గ ప్రతినిధులు ముస్లిం మత పెద్దలతో కలిసి ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ నీలం సంజీవ, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, పలువురు వార్డు సభ్యులు నాయకులు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వాసుపత్రుల అభివృద్ధి

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ ఆసుపత్రులను మెరుగుపర్చి.. మంచి వైద్యం అందిస్తున్నామని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే సతీష్ కుమార్ గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మాతా శిశు సంరక్షణకు తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుం దన్నారు. మాతా శిశు సంరక్షణలో న్యూట్రీషన్ కిట్లు,కేసీఆర్ కిట్ల పథకాన్ని దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభు త్వం అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజిని తిరుపతిరెడ్డి, హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస, అక్కన్నపేట ఎంపీపీ లక్ష్మి బిలు నాయక్ , డాక్టర్ వెంకటేశ్వరులు తదితరులు పాల్గొన్నారు.





ఇద్దరు పిల్లలను విక్రయించే యత్నం

అడ్డుకున్న బాలల సంక్షేమ సమితి అధికారులు

నవతెలంగాణ-మిరుదొడ్డి

ఇద్దరు పిల్లలను విక్రయిస్తుండగా బాలల సంక్షేమ సమితి అధికారులు అడ్డుకుని.. బాలల పరిరక్షణ విభాగానికి తీసుకెళ్లారు. ఈ ఘటన మండల పరిధిలోని మల్లుపల్లిలో జరిగింది. గ్రామ సర్పంచ్ సిద్ధి భారతి భూపతి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పానేటి పోచయ్య, రేణుక దంపతులకు ఇద్దరు కుమారులు గౌతమ్ (3), తరుణ్(18 నెలలు) ఉన్నారు. భార్య భర్తల గొడవల కారణంగా రేణుక ఇంటి నుంచి వెళ్లిపోయింది. కాగా పోచయ్య కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అయితే పిల్లలను పోషించే స్థోమత లేకపోవడంతో.. ఇద్దరు కుమారులను విక్రయించేందుకు వారు సిద్ధమయ్యారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ సిద్ధి భారతి భూపతి గౌడ్ సిడబ్ల్యూసీకి సమాచారం అందించారు. వెంటనే ప్రొటెక్షన్ ఆఫీసర్ రాజు, శిశుగృహ సామాజిక కార్యకర్త రాజారాం, డీసీపీయూ సామాజిక కార్యకర్త అనిత, రాణి, కౌన్సిల ర్ నర్సింలు మల్లుపల్లి గ్రామానికి చేరుకొని గ్రామ సర్పంచ్ సిద్ధి భారతి భూపతి గౌడ్ సమక్షంలో విచారణ చేపట్టారు. రెస్క్యూ చేసిన పిల్లలను వైద్య పరీక్షల నిమిత్తం సిద్ధిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇలాంటి పిల్లలను పోషించలేని పరిస్థితుల్లో ఉన్నవారు తమ పిల్లలను జిల్లా బాలల పరిరక్షణ విభాగానికి అప్పగించాలని సూచించారు. వారి సంరక్షణ బాధ్యతలను ప్రభుత్వం తీసుకుం టుందని, అదేవిధంగా పిల్లలు లేని దంపతులు ఎట్టి పరిస్థితు లలోనూ పిల్లలను అక్రమంగా కొనొద్దన్నారు. ఇలాంటి ఘటనలకు పాల్పడితే మానవ అక్రమ రవాణా చట్టం క్రింద కేసు నమోదు చేస్తామని జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాము హెచ్చరించారు.



మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-జిన్నారం

మైనార్టీ వర్గాల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం సీఎం కేసీఆర్ నేతృత్వంలో అనేక సంక్షేమ పథకాలను చేపడుతోందని బీఆర్ఎస్ రాష్ట్ర నేత నీలం మధు ముదిరాజ్ అన్నారు. జిన్నారం మండల కేంద్రంలో గల హజరత్ గహే రబ్ షావలి దర్గా ఉర్సు ఉత్సవ కార్యక్రమానికి నీలం మధు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్ఎంఆర్ శ్రేణులు, స్థానిక గ్రామస్తులు ఆయనకు బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉర్సు ఉత్సవాల నిర్వాహక కమి టీ ప్రతినిధులు ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సమస్యలను పరిష్కరించేలా చూడాలని నిర్వాహక కమిటీ నీలం మధుకు విజ్ఞప్తి చేయగా.. తనవంతు కృషి చేస్తానన్నారు. ఎలాంటి ఇబ్బందులు కష్టాలు ఉన్న ఆదుకునేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మైనార్టీల అభివృద్ధి కోసం మైనార్టీ గురుకుల హాస్టల్స్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.ద మైనారిటీ వర్గాల పురోభివృద్ధికిగాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలకు నిర్వహిస్తోందన్నారు. నియోజకవర్గంలో మైనార్టీలకు ఎప్పుడు అండగా ఉంటానని.. ఏ సాయం కావాలన్నా వెంటనే ఎన్ఎంఆర్ యువసేన సభ్యులతో తీర్చేందుకు సిద్ధంగా ఉంటానన్నారు. మైనార్టీలందరూ బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. సంక్షేమం అభివృద్ధి నిరంతరంగా కొనసాగాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని దీవించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్ర మంలో జిన్నారం మాజీ ఎంపిటిసి పొట్టి భాస్కర్, సమీయు ద్దిన్, లాలగూడ హాఫ్రయుద్దీన్, జాకీరుద్దీన్, గులమ్ దస్తగిరి, సిద్దిక్, సాజిద్, శేఖర్, సత్య నారాయణ, శంకర్, వినోద్, రవి, ఎన్ఎంఆర్ యువసేన ప్రతినిధులు, పలువురు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

కంటైనర్ ఢీకొని మహిళా మృతి

నవతెలంగాణ-పటాన్‌చెరు

భారీ కంటైనర్ ఢీకొని ఓ మహిళ మృతి చెందిన ఘటన పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని ఓల్డ్ బోయిన్ పల్లికి చెందిన గౌసియా బేగం (45) శుక్రవారం సాయంత్రం పటాన్‌చెరులో ఉండే అమ్మగారి ఇంటికి బయల్దే రింది. పటాన్‌చెరు బస్టాండ్ వద్ద బస్సు దిగిన ఆమె జేపీ కాలనీలో ఉండే తన తల్లి ఇంటికి వెళ్లడానికి బస్టాండ్ ఎదుట జాతీయ రహదారి దాటుతుండగా.. అదే సమయంలో హైదరా బాద్ వైపు నుండి సంగారెడ్డి వైపు వెళ్తున్న భారీ కంటైనర్ లారీ వేగంగా వచ్చి గౌసియా బేగంను ఢీకొట్టింది. దీంతో ఆమె తలకి తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలిని పోస్టుమార్టం నిమిత్తం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి తమ్ముడు అబ్దుల్ ఖాదర్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ ప్రసాద్ రావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రూ.30 లక్షలతో సీసీ రోడ్డు పనులు

నవతెలంగాణ-మునిపల్లి

అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశాలతో మండల పరిధిలోని చిన్నచెల్మెడ గ్రామంలో మంజూరైన రూ.30 లక్షలకు సంబంధించి సీసీరోడ్డు పనులను జెడ్పీటీసీ సైతర మీనాక్షి సాయికుమార్, ఎంపీపీ శైలజ శివశంకర్‌లు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతీ పల్లెకు సీసీ రోడ్లు మంజూరు చేసి సమస్యలు లేని పల్లెలుగా తీర్చిదిద్దు తున్న దన్నారు. మండల అభివృద్ధికి అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఎంతగానో కృషి చేస్తున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయభాస్కర్, చీలపల్లి సర్పంచ్ వీరన్న పాటిల్, ఉప సర్పంచ్ ధత్తు గౌడ్, బీఆర్ఎస్ నాయకుడు వీరన్న, బీఆర్ ఎస్ గ్రామ అధ్యక్షుడు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వానివి కుట్రపూరిత రాజకీయాలు

నవతెలంగాణ-పటాన్‌చెరు



భారత్ జోడో యాత్రతో దేశ ప్రజల మన్నలను పొందుతున్న ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ పై ప్రధాని మోడీ కక్ష కట్టి ఇబ్బందుల పాలుచేస్తున్నారని ఐఎన్‌టీయూ జిల్లా అధ్యక్షులు కొల్కూరి నర్సింహ రెడ్డి ఆరోపించారు. మోడీ ఏం చేసినా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్సే అధికారం చేపడుతుందన్నారు. రాహుల్ గాంధీ అనర్హత పై స్టే కోసం వేసిన పిటిషన్‌ను గుజరాత్ హైకోర్ట్ కక్ష్య పూరితంగా వ్యవహరించి విచారణకు స్వీకరించకుండా తిరస్కరించడం కేంద్రంలోని మోడీ బిజెపి ప్రభుత్వ కుట్రపూరిత, రాజకీయ కక్ష సాధింపు ధోరణికి నిదర్శనమన్నారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా కర్ణాటక ఎన్నికల్లో వచ్చిన ఫలితాలే వచ్చే ఎన్నికలలో వస్తాయ న్నారు. ఎన్ని కేసులు నమోదు చేసినా బీజేపీ మోడీ ప్రభుత్వం అదాని సంబంధాలను రాహుల్ గాంధీ ప్రశ్నించడం ఆపరన్నారు. ఎన్ని కేసులు పెట్టిన కాంగ్రెస్ పార్టీ భయపడబోదని రాహుల్ గాంధీకి యావత్ భారత్ పూర్తి మద్దతు ఉంటుందన్నారు.

ఆ నలుగురు..


- జహీరాబాద్ టికెట్ ఎవరికో..?
- బీఆర్ఎస్‌లో ఇప్పటికే ఇద్దరు.. మరో ఇద్దరు చేరిక
- ఒక్క టికెట్‌కు నలుగురు పోటీ
- మరో ఛాన్స్ కోసం ఎమ్మెల్యే మాణిక్యరావు పట్టు
- తనకే వస్తుందన్న ఆశలో ఎర్రోళ్ల శ్రీను
- టికెట్ భరోసాతోనే పార్టీలో చేరికంటున్న నరోత్తం, వసంత్ అనుచరులు

నవతెలంగాణ-మెదక్‌ప్రాంతీయ ప్రతినిధి

హాట్రిక్ కొట్టాలన్న పట్టుదలతో ఉన్న సీఎం కేసీఆర్ ఆయా నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా మంత్రి హరీశ్‌రావు సైతం అదే పనిగా పావులు కదుపుతున్నారు. పది నియోజకవర్గాల్లోనూ బీఆర్ఎస్ అభ్యర్థులే గెలవాలన్న లక్ష్యంతో అభ్యర్థుల వేటలో పడ్డారు. అధికార పార్టీ కావడంతో ఆశావాహుల సంఖ్య పెరుగుతోంది. ముఖ్యంగా జహీరాబాద్ నియోజకవర్గంలో టికెట్ ఆశిస్తున్న నాయకులు పెరుగుతున్నారు. ఒకప్పుడు కాంగ్రెస్‌కు కంచు కోటగా ఉన్న జహీరాబాద్ రాజకీయ ముఖచిత్రం మారి పోయింది. తెలంగాణ ఏర్పడ్డాక నియోజకవర్గం అన్ని రంగా ల్లో అభివృద్ధి చెందుతోంది. బీఆర్ఎస్ 2018లో గెలడంలో అభివృద్ధిపై కేంద్రీకరించింది. దీంతో బీఆర్ఎస్ గ్రామ గ్రామాన బలపడింది. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడంతో బీఆర్ఎస్ బలమైన పార్టీగా విస్తరించింది. వచ్చే ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ గెలవాలని చూస్తుంది. అందుకే ప్రజల్లో పాపులారిటీ, పార్టీ పరంగా అందరూ మెచ్చే వ్యక్తిని బరిలోకి దించాలని చూస్తుంది.

పెరిగిన బీఆర్ఎస్ ఆశావాహులు..

ప్రస్తుత ఎమ్మెల్యే మాణిక్యరావుతో పాటు మరో ముగ్గురు టికెట్ ఆశిస్తున్నారు. పోటీ తీవ్రమవ్వడమే కాకుండా సమయం సమీపిస్తుండడంతో ఆశావాహుల్లో టెన్షన్ మొదలైంది. సిట్టింగ్ ఎమ్మెల్యే మాణిక్యరావు మరో సారి అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. ఆయన పలుమార్లు సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రా వులను కలిశారు. తిరిగి పోటీ చేసేందుకు పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. నాలుగున్నరేళ్ల కాలంలో ఆయన నియోజకవర్గ కేంద్రంలో అందు బాటులో ఉంటూ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందేలా చూశారు. పార్టీ పరంగా ఆయనకు వ్యతిరేకంగా మరో రెండు గ్రూపులు న్నాయి. మాజీ ఎమ్మెల్సీ ఫరీదొద్దీన్ బతికున్నంత కాలం ఆయనతో ఎమ్మెల్యేకు సఖ్యతలేదు. ఆయన చనిపోయాన ఆయన అనుచరులు దూరంగా ఉంటూ వచ్చారు. ఎర్రోళ్ల శ్రీను సైతం జహీరాబాద్ టికెట్ రేసులో ఉంటూ నియోజకవర్గంలో పట్టు పెంచుకున్నారు. ఎమ్మెల్యేకు దూరంగా ఉన్న వాళ్లందర్నీ చేరదీశారు. రాష్ట్ర స్థాయిలో కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్నప్పటికీ ఆయన విద్యార్థి జేఏసీ ఉద్యమకారుడుగా అసెంబ్లీలో అధ్యక్షా అనాలనే పట్టు దలతో ఉన్నారు. అందుకే సీరియస్‌గా టికెట్ కోసం ప్రయ త్నిస్తున్నట్లు చెబుతున్నారు. అధిష్టానం నుంచి స్పష్టమైన హామీ కూడా ఉన్నట్లుగా ఆయన అనుచరులు చెప్పుకునే వాళ్లు. ఎర్రోళ్ల శ్రీను, మాణిక్యరావుల మధ్య ఉన్న పోటీ కాస్త తాజాగా మరో ఇద్దరు బీఆర్ఎస్‌లో చేరడంతో మరింత పోటీ పెరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకుడు నరోత్తం అనుహ్యంగా సీఎం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిపోయారు. కాంగ్రెస్ నుం చి టికెట్ రేసులో ఉన్న నరోత్తం సడన్‌గా బీఆర్ఎస్‌లో చేరడమంటే ఆయనకు టికెట్ ఇస్తామనే హామీ కేసీఆర్ ఇచ్చి ఉంటారనే చర్చ నియోజకర్గంలో నడుస్తుంది. టీడీపీ నుంచి రెండుసార్లు పోటి చేసి ఓడినప్పటికీ నియోజకవర్గంలో ప్రజల్లో ఉంటూ వచ్చారు. కాంగ్రెస్‌లో గీతారెడ్డితో పొసగకపోవడంతో కాంగ్రెస్‌ను వీడినట్లు చెబుతున్నారు. మరో పక్క సామాజిక కార్యకర్త ఢిల్లీ వసంత్ కూడా బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ప్రకటించుకున్నారు. పార్టీ కోసం ఎకరం స్థలాన్ని కూడా ఇచ్చారు. నరోత్తం, వసంత్ ఆర్థికంగా బలమైన వనరులున్న వ్యక్తులు కావడం, నియోజకర్గంలో పట్టుండడంతో టికెట్ కోసం సీరియస్‌గా ప్రయత్నిస్తున్నట్లు చెబుతున్నారు.





మాణిక్యరావు



ఎర్రోళ్ల శ్రీనివాస్



ఢిల్లీ వసంత్



వై.నరోత్తం

'అధికార పార్టీలో టికెట్ రేస్ మరింత దూసుకుపోతుంది. జహీరాబాద్ ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గంలో ఆశావాహుల సంఖ్య పెరుగుతోంది. ఇప్పటి వరకు ఇద్దరే రేసులో ఉండగా తాజాగా మరో ఇద్దరు ఉద్దండులు ఆ జాబితాలో చేరారు. ఒక్క టికెట్ కోసం 'ఆ నగులురు' పోటీ పడుతున్నారు. మళ్లీ తనకే టికెట్ ఇవ్వాలని సిట్టింగ్ ఎమ్మెల్యే మాణిక్యరావు పట్టుపడుతుండగా ఈ సారి ఏలాగైనా తనకే ఛాన్స్ వస్తుందన్న ధీమాలో మౌలిక సదుపాయాల కల్పన సంస్థ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీను ఉన్నారు. తాజాగా కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరిన నరోత్తం సైతం తనకే టికెట్ వస్తుందన్న భరోసాతో ఉన్నారు. మరో పక్క సామాజిక కార్యకర్తగా గుర్తింపు పొందిన ఢిల్లీ వసంత్ సైతం గులాబీ కండువ కప్పుకునేందుకు సిద్ధమయ్యారు.'

నరోత్తం పార్టీ వీడడంతో కాంగ్రెస్‌కు నష్టమే

కాంగ్రెస్‌లో మాజీ మంత్రి గీతారెడ్డి, టీపీసీసీ సభ్యులైన నరోత్తం ఇద్దరూ టికెట్ రేసులో ఉన్నారు. ఇద్దర్లో నరోత్తంకు జనంలో ఎక్కువ ఆధరణ ఉందనే చర్చ నడిచింది. నరోత్తంకు జహీరాబాద్ టికెట్ ఇస్తే గెలిచే అవకాశముందనే చర్చ కూడా రాజకీయ వర్గాల్లో నడిచింది. గీతారెడ్డి నుంచి వ్యతిరేకత రాకుండా ఉండేందుకు ఆమెకు కంటోన్మెంట్ (ఎస్సీ రిజర్వుడ్) టికెట్ ఇచ్చే అవకాశముందనే ప్రచారం కూడా జరిగింది. పార్టీకి బలమైన అభ్యర్థిగా పరిశీలిస్తున్న తరుణంలో నరోత్తం బీఆర్ఎస్‌లో చేరడంతో కాంగ్రెస్ షాక్ తగిలినట్లైంది. అయితే గీతారెడ్డి లేదంటే బీఆర్ఎస్ నుంచి టికెట్ రాని నాయకుల్ని చేరదీయాలని కాంగ్రెస్ అధిష్టానం ఆలోచిస్తున్నట్లు ఆ పార్టీ వర్గాలు పేర్కొంటున్నారు. నరోత్తం పార్టీ మారినందున ఆయన వెంట కాంగ్రెస్ శ్రేణులు ఏ మేరకు వెళ్తారనేది చూడాలి. అనుచరులు తప్ప కాంగ్రెస్ క్యాడర్ ఎవరూ బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపకపోవచ్చని చెబుతున్నారు. ఎన్నికల వేళ రాజకీయాల్లో ఎవరు ఎటు వైపు ఉంటారో..? అంతు చక్కిన పరిస్థితుల్లో ఆయా పార్టీల అధిష్టానాలు కూడా బి-ఫామ్ చేతికొచ్చే వరకు ఎవరికీ గ్యారంటీ అని చెప్పలేం.

భూ క్రమబద్ధీకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

- రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్, మెదక్

జిల్లాలో భూ క్రమబద్ధీకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ కలెక్టర్లకు సూచించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, తహసిల్దార్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జీఓ 58, 59, 76, 118 క్రింద భూ క్రమబద్ధికరణ, ధరణి పెండింగ్ దరఖాస్తులు, ధరణిలో నూతన ఆప్షన్ పై సమీక్షించారు. ఈ సందర్భంగా నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, జీఓ 59 క్రింద గతంలో వచ్చిన దరఖాస్తులలో రూ. 10 లక్షల కంటే అధికంగా చెల్లించాల్సిన 1458 దరఖాస్తుదారులు ఇప్పటి వరకు చెల్లింపులు ప్రారంభించలేదని, వెంటనే వారికి నోటీసులు జారీ చేసి చెల్లింపు చేయని పక్షంలో భవన నిర్మాణాల కూల్చివేతలు ప్రారంభించాలని సూచించారు. జీఓ 59 క్రింద లక్ష లోపు చెల్లించాల్సిన 3689 దరఖాస్తుదారులకు సైతం నోటీసు అందించి త్వరితగతిన చెల్లింపు చేసేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం చాలా తక్కువ ధరకు భూ క్రమబద్ధీకరణ చేస్తున్నప్పటికీ అలసత్వం వహించడం సరికాదని, లబ్దిదారులు ముందుకు వచ్చి చెల్లింపులు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. భూముల క్రమబద్ధీకరణ కటాఫ్ తేదీని 2 జూన్ 2020 కు పొడిగిస్తూ జీఓ 58, 59 ,76 కింద ప్రభుత్వం మరో మారు దరఖాస్తులను స్వీకరించిందని, అట్టి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టేందుకు బృందాలను ఏర్పాటుచేసి నెలరోజుల వ్యవధిలో క్షేత్రస్థాయి విచారణ ద్వారా అర్హులను ఎంపిక చేయాలని సూచించారు. ధరణి కింద పెండింగ్ ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్లకు సూచించారు. భూ సమస్యల పరిష్కారం కోసం ధరణిలో కొత్తగా ఐదు మాడ్యూల్స్ అందుబాటులోకి తెచ్చామని, ధరణి సేవలను విస్తృతం చేయడంతో పాటు చిన్న, చిన్న లోపాలను సవరించడం జరుగుతుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సిద్దిపేట కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, మెదక్ కలెక్టర్ రాజర్షి షాతో పాటు అధికారులు పాల్గొన్నారు.





వీడియో కాన్ఫరెన్స్ అనంతరం మెదక్ జిల్లా అధికారులు, తహసీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, ధరణి ఆపరేటర్లతో ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. జీఓ 59 క్రింద ఇండ్ల స్థలాల క్రమబద్ధీకరణకు లక్ష లోపు, 10 లక్షల పై రుసుము కట్టవలసి ఉన్న వారికి నోటీసులు ఇచ్చి తక్షణమే వసూలు చేయాలని సూచించారు. పొడగింపు తరువాత నూతనంగా జీఓ 58 కింద వచ్చిన 1230 దరఖాస్తులు, జీఓ 59 క్రింద వచ్చిన 897 దరఖాస్తులను జిల్లా అధికారులు, తహశీల్దార్లు, డిప్యూ టీ తహసీల్దార్లతో ఏర్పాటుచేసిన 21 సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించి సరైన వివరాలను సంబంధిత యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా సర్వే బృందాలు గ్రామాల్లో ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములు, అటవీ భూములున్నాయో మ్యాపింగ్ చేసుకుని సరిహ ద్దులు ఏర్పాటు చేయాలన్నారు. ధరణి కింద పెండింగులో ఉన్న 4,271 దరఖాస్తులను పరిష్కరించాలని సూచిం చారు. మండలాల్లో అర్హులైన లబ్దిదారులకు ఇండ్ల స్థలాల పంపిణీకి స్థలాలను గుర్తించి లే అవుట్ సిద్ధం చేయాలని, గ్రామ పంచాయతీ తీర్మానాలకు ప్రాముఖ్యత ఇవ్వాలని తహసీల్దార్లకు సూచించారు. జిల్లాలో ఖాళీగా ఉన్న చౌక ధరల దుకాణాల భర్తీకి చర్యలు తీసుకోవడంతో పాటు నూ తనంగా ఏర్పాటు చేయాల్సిన చౌక ధరల దుకాణాలపై నివేదిక అందజేయాలన్నారు. నేడు నర్సాపూర్‌లో రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య మంత్రి చేతుల మీదుగా పోడు పట్టాలు ఇచ్చు టకు మండల వారీగా పట్టాలు సిద్ధం చేసుకొని తీసు కురా వాలని ఆదేశించారు. మండలాల్లో ఆరోగ్య ఉపకేంద్రాల భవన నిర్మాణాలకు వెంటనే స్థలాలు గుర్తించి అప్పగించాలని ఆదేశించారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా సంపద వనాల కింద 24 బ్లాకు లను గుర్తించా మన్నారు. గృహలక్ష్మి కింద జనధన్ ఖాతా కాకుండా కొత్తగా మహిళ లబ్ధిదారుల పేర ఖాతాలు తెరిపించాలన్నారు. రెం డు పడ కల గదుల ఇళ్లకు సంబంధించి పెండింగ్ లబ్ధిదా రుల వివ రాలు అందజేయాలన్నారు. అదేవి ధంగా నూతన ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

దళితుల పట్ల వివక్ష చూపుతున్న వారిని శిక్షించాలి

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ నియోజకవర్గంలోని జగదేవుపూర్ మండలంలో గల తిమ్మాపూర్ గ్రామంలో దళితుల పట్ల వివక్ష చూపుతున్న వారిని కఠినంగా శిక్షించాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని దళితు లను దేవాలయాల లోనికి రానివ్వకపోవడం, తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొన కుండా వివక్ష చూపడం, దళితులకు క్షవరం చేయడాన్ని నిరాకరించడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ వివక్ష చూపడం వెనుక ఎవరున్నా ఎంతటి వారైనా గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి శిక్షపడేల చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే జిల్లా అధికారులు గ్రామాన్ని సందర్శించి గ్రామంలో సహపంక్తి భోజనాలు, దేవాలయాల ప్రవేశం, అందరితో పాటు దళితులకు క్షవరం చేపించాలని కోరారు. లేని యెడల జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

నిందితుడిపై మర్డర్ కేసు నమోదు

నవతెలంగాణ-దుబ్బాకరూరల్

భూ తగాదాల్లో గాయపడిన అక్బర్ పేట్ భూంపల్లి మండల పరిధిలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన ఎర్రోళ్ల ఎల్లయ్య(62) హైదరాబాద్ గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం అర్ధరాత్రి మృతి చెందారు. ఈ మేరకు నిందితుడు జిగిరి స్వామి పై ఉన్న కేసును మర్డర్ కేసుగా మార్చినట్టు అక్బర్ పేట్ భూంపల్లి ఎస్ ఐ గంగరాజు శుక్రవారం తెలిపారు. ఈ కేసు తదుపరి విచారణ దుబ్బాక సీఐ పరిశోధన చేస్తున్నారన్నారు.

భార్యను చంపడానికి ప్రయత్నించిన వ్యక్తికి ఐదేండ్ల జైలు శిక్ష

నవతెలంగాణ-కొండాపూర్

భార్యను గొంతుకోసి చంపడానికి ప్రయత్నించిన ఓ వ్యక్తికి ఐదేండ్ల జైలు శిక్షతోపాటు ఆరువేల రూపాయల జరిమానాను కోర్టు విధించింది. వివరాల్లోకి వెళ్తే.. కొండాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మంజీర హౌస్ తోడేలు గూడేనికి చెందిన అశ్విన్ కుమార్, జాదవ్ శకుంతల దంపతులకు ఇద్దరు సంతానం. అయితే శకుంతల ఎవరితో మాట్లాడినా.. అశ్విన్ కుమార్ అనుమానపడేవాడు. మానసికంగా, శారీరకంగా హింసించేవాడు. ఈ క్రమంలో ఐదేండ్ల క్రితం సర్జికల్ బ్లేడుతో శకుంతలను చంపడానికి ప్రయత్నించాడు. ఆమె గట్టిగా అరవడంతో చుట్టు పక్కల వారు రాగా.. శకుంతల తప్పించుకుంది. వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో నాటి ఎస్సై రాజశేఖర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు. కాగా కోర్టులో అసిస్టెంట్ సెషన్స్ జడ్జి రాధాకృష్ణ చౌహన్ శుక్రవారం నిందితుడు అశ్విన్ కుమార్‌కు ఐదేండ్ల జైలు శిక్ష, ఆరువేల రూపాయల జరిమానాను విధించారు.

కబ్జాలపై ఉన్న యావ ప్రజా సమస్యలపై లేదు

- వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి బుద్ధి చెప్పాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

నవతెలంగాణ-చేర్యాల

జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి భూ కబ్జాలపై ఉన్న యావ ప్రజా సమస్యలపై, చేర్యాల ప్రాంత అభివృద్ధిపైన లేదని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ముత్తిరెడ్డికి తగిన గుణపాఠం చెబుతారన్నారు. సీపీఐ(ఎం)చేర్యాల మండల కమిటీ సమావేశాన్ని శుక్రవారం మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయంలో ఎస్.కనకయ్య అధ్యక్షతన నిర్వహి ంచారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మల్లారెడ్డి హాజరై మాట్లాడారు. ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఇప్పటికైనా భూ దాహాన్ని వదులుకొని, భూ కబ్జాలు మానివేయాలని, చేసిన భూ కబ్జాలను వదులుకోవాలని డిమాండ్ చేశారు. ముత్తిరెడ్డి అసమర్థత వల్ల చేర్యాల ప్రాంతం గడిచిన తొమ్మిదేండ్ల కాలంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. ప్రజల క్షేమం, చేర్యాల ప్రాంత అభివృద్ధి పట్ల ఆయనకు ఏ మాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. 2020లో నాటి చేర్యాల గ్రామ పంచాయతీ ఆధీనంలో ఉన్న పెద్ద చెరువు స్థలం పశువుల అంగడిని తన కూతురు తుల్జా భవాని రెడ్డి, మరో ఇద్దరు తన అనుచరుల పేరున అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. అంతేకాకుండా తాను చట్టబద్ధంగా ఆ భూమిని పొందానని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. కాగా తుల్జా భవాని రెడ్డి ఇటీవలే ఆ భూమిని తిరిగి చేర్యాల మున్సిపాల్టీకి అప్పగిస్తానని ఆ భూమిలో గోడను తొలగించి పశువుల అంగడినీ పునఃప్రారంభించడాన్ని సీపీఐ(ఎం) హర్షిస్తున్న దన్నారు. ఇంత జరిగినా ఆ మత్తడి భూమిలో కొంత భాగానికి ఎమ్మెల్యే మళ్లీ కనీలు నాటించడం సిగ్గుమాలిన చర్య అన్నారు. ఎన్ని రోజులైనా ఆక్రమించిన ఈ మత్తడి భూమిని తిరిగి చేర్యాల మున్సిపాల్టీకి అప్పగించాల్సి ఉంటుందన్నారు. పూర్తిస్థాయిలో మత్తడి భూమి మొత్తాన్ని మున్సిపాలిటీకి అప్పగించేంతవరకు పార్టీ కార్యకర్తలు పోరాడుతారని, వెను తిరిగే సమస్య లేదని హెచ్చరించారు. మత్తడి కాలువను ప్లానింగ్ లేకుండా ప్రకృతికి విరుద్ధంగా మళ్ళించే దానిని వెంటనే నిలిపివేయాలని గతంలో సహజసిద్ధంగా మత్తడి నీటిని రోడ్డుకిరువైపులా సైడ్ కాలువల ద్వారా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. చేర్యాల ప్రాంత అభివృద్ధి విషయంలో పార్టీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పోరాటాన్ని ఉధృతం చేస్తూ రాజీలేని పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, కమిటీ సభ్యులు గొర్రె శ్రీనివాస్, మేడిపల్లి చందు, మల్కనీ ఎల్లయ్య, పొనుగోటి శ్రీనివాస్ రెడ్డి, రేపాక కుమార్, దర్శనం రమేష్, ఎండి కరీం పాల్గొన్నారు.



గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలి

నవతెలంగాణ-గజ్వేల్

గ్రామ పంచాయతీ కార్మికులకు వెంటనే వేతనాలను పెంచాలని.. కనీసం వేతనం రూ.26వేలు ఇవ్వాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. గజ్వేల్ ఐవోసీలో ఉన్న ఎంపీడీ వోకి శుక్రవారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సంద ర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ కార్మికులు వేతనల పెంపుదల కోసం రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వం గ్రామ పంచాయతీ వర్కర్ల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నదన్నారు. మేడే రోజున వేయి రూపాయలు పెంచినప్పటికీ.. పెరుగుతున్న ధరలతో ప్రభుత్వం ఇచ్చే వేతనాలు రూ.9,500 సరిపోవడం లేద న్నారు. అనేక గ్రామాల్లో వీటిని కూడా అమలు చేయని పరి స్థితి ఉందన్నారు. 11వ పిఆర్సి ప్రకారం కనీస వేతనం రూ.19500 నిర్ణయించిందని వాటిని కూడా అమలు చేయట్లేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమానపని కి చేయాలన్నారు. కార్మికులందరికీ ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, గుర్తింపు కార్డులు, డ్రెస్సులు, సబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆదివారం, పండుగ సెలవుల్లో వేతనం కట్టి ఇవ్వాలన్నారు. ప్రమాద బీమా రూ.10 లక్షలు కల్పించాలని.. అర్హులైన వారికి కరోబాలుగా నియమించాల న్నారు. కారోబార్లను పంచాయతీ కార్యదర్శుల ప్రమోషన్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ సీఐటీయూ నాయకులు స్వామి, మహాలక్ష్మి, ఎస్ మల్లయ్య, నాంపల్లి, తిరుపతి లచ్చయ్య, పెంటవ్వ, బాలవ్వ, ఎల్లం, సతయ్య నరేష్, పొశయ్య పాల్గొన్నారు.



సాంబశివరావు అరెస్టును ఖండిస్తున్నాం

- వెంటనే ఆయన్ను విడుదల చేయాలి
- సీపీఐ సదాశివపేట పట్టణ కమిటీ డిమాండ్

నవతెలంగాణ-సదాశివపేట

ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మరోమారు వరంగల్‌కు వస్తున్న మోడీ రాకను వ్యతిరేకించినందుకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావును అరెస్టు చేయడాన్ని సీపీఐ సదాశివపేట పట్టణ కమిటీ తీవ్రంగా ఖండించింది.



ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి పి.వినోద మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పాటు సమయంలో ప్రధాని మోడీ అనేక విభజన హామీలు ఇచ్చారని.. అందులో ఏ ఒక్కటి కూడా నేటికీ అమలు కాలేదన్నారు. ఖాజీపేటకు రైల్వే కోచ్, పోలవరానికి జాతీయ హెూదా, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలతోపాటు తెలంగాణకు అన్ని విధాల కేంద్రం అండగా ఉంటుందని చెప్పారన్నారు. అందులో ఏ ఒక్కటి అమలు కాలేదని.. అలాంటిది త్వరలో వరంగల్‌లో జరగబోయే సభకు ప్రధానమంత్రి ఏ ముఖం పెట్టుకుని వస్తారని, ఆయన రాకను సాంబశివరావు వ్యతిరేకించారన్నారు. దీనికే అరెస్టు చేయడం దారుణమని.. ఆయన్ను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దత్తు ఒమర్ మహబూబ్ అలీ, ఫరీద్, నిర్మల దేవి, బిపాషా, ముస్తఫా, సాదికలి, పీరప్ప, పాండు, దుర్గయ్య, యాకుబ్, మోయిన్, లక్ష్మి, తస్లీమ్, వాహిదా, రాజమణి తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ 2
సంగారెడ్డి
శనివారం 08 జులై 2023

సమయానికి బస్సుల్లేవని విద్యార్థుల నిరసన..



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ ప్రాంతంలో సమయానికి బస్సులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని.. వెంటనే బస్సులు వేయాలని బొల్లారం మున్సిపల్ ఆఫీస్ ఎదుట బస్సులను ఆపి విద్యార్థులు శుక్రవారం నిరసన తెలిపారు. ఈ ప్రాంతం నుంచి నిత్యం విద్యార్థులు, ఉద్యోగస్తులు, వివిధ పనుల మీద అనేక మంది రాకపోకలు సాగిస్తుంటారు. వీరందరికీ ఉదయం ఒక్కటే బస్సు రావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. సమయానికి పాఠశాలకు వెళ్లలేకపోతున్నామన్నారు. ఈ విషయాన్ని ఎన్నో సార్లు స్థానిక అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలియజేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా స్పందించి వెంటనే అదనంగా బస్సులు వేయాలన్నారు.

రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్‌గా తన్వీర్



నవతెలంగాణ-జహీరాబాద్

రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్‌గా మాజీ మంత్రి, దివంగత నేత మొహమ్మద్ ఫరీదుద్దీన్ తనయుడు, మైనార్టీ కమిషన్ మెంబర్ మొహమ్మద్ తన్వీర్ నియమితులయ్యారు. దీంతో సీఎం కేసీఆర్‌కు, ఆర్థిక, వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి హరీశ్‌రావుకు తన్వీర్ కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి హరీశ్‌రావును ఆయన నివాసంలో కలిసి బొకే ఇచ్చి.. తనమీద నమ్మకంతో పదవీ బాధ్యతలు అప్పజెప్పినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివకుమార్, కోహిర్ ఎంపిటిసి-2 కౌసర్ హన్నన్, బీఆర్ఎస్ తాలుఖా నాయకులు బిజి, సందీప్, యువ నాయకులు మర్రి బాల్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బోనాల సందర్భంగా చింతా ప్రభాకర్‌కు ఆహ్వానం

నవతెలంగాణ-సంగారెడ్డి

ఈనెల 11నుంచి పట్టణంలో జరగనున్న ఎల్లమ్మ తల్లి బోనాల పండుగకు రావాలని రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మెన్ చింతాప్రభాకర్‌కు గౌడ కులస్తులు ఆహ్వాన పత్రికను అందజేశారు. శుక్రవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. పట్టణ, ప్రజలు పరిసరాల ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని బోనాల ఉత్సవాలను విజయవంతం చేయాలని గౌడ సంఘం బోనాల ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజ్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభూ గౌడ్,పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఆర్. వెంకటేశ్వర్లు, నరసింహులు, విజేందర్ రెడ్డి, గౌడ సంఘం నేతలు పాల్గొన్నారు.



మహంకాళి ఆలయ వార్షికోత్సవంలో పులిమామిడి రాజు

నవతెలంగాణ-సదాశివపేట

మహంకాళి ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయంలో అమ్మవారికి పీఎంఆర్ డెవలపర్, 12వ వార్డ్ కౌన్సిలర్ పులిమామిడి రాజు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డప్పు వాయిద్యాలతో పురవీధుల మీదగా ఊరేగింపు నిర్వహించారు. ఆలయం చేరుకొని అమ్మవారికి అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం, మాజీ కౌన్సిలర్ సాతాని ఈశ్వరయ్య, సాతాని శ్రీశైలం, నల్ల సుధాకర్, ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు తుల్జారాం, శంకర్, రవి, ఆలయ కమిటీ భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు గ్రంథాలయాలు ఎంతో ఉపయోగకరం

నవతెలంగాణ-న్యాల్‌కల్

విద్యార్థులకు గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడుతాయని మెటల్‌కుంట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం కాశీనాథ్ స్వామీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన ఊరు-మనబడితో పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటు జరిగిందన్నారు. గ్రంథాలయాల వల్ల విద్యార్థులకు మంచి విద్యాబోధనకై పఠన ఉత్సవ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గ్రంథాలయాల ఏర్పాటుతో విద్యార్థులకూ ఆసక్తి సైతం పెరుగుతందన్నారు. కాగా మెటల్ కుంట పాఠశాలలో 154 విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. విద్యార్థుల కోసం మన ఊరు మనబడి తో ఉచిత పాఠ్యపుస్తకాలు, బెంచీలు, కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు మంచి భోజనం అందిస్తున్నామన్నారు.



అంగన్వాడీ కేంద్రాలపై ఆరోపణలు సరికాదు

నవతెలంగాణ-పుల్కల్

అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యతలేని సరుకులు అందిస్తున్నారని ఎన్ఎస్‌యూఐ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని.. ఇది సరికాదని పుల్కల్ ఎంపీటీసీ శ్రీనివాస్ చారి మండిపడ్డారు. శుక్రవారం పుల్కల్ మండల కేంద్రంలో ఉన్న నాలుగు అంగన్వాడి కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో నాణ్యతతో కూడిన సరుకులను రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేస్తున్నదన్నారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు లేనిపోని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఇకముందు ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తే తాము చూస్తూ ఊరుకోబోమన్నారు. చర్చలు పెట్టి ఆధారాలు చూపించాలని.. తాము చర్చలకు ఎప్పుడైనా సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ మహేష్ బాబు, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు మహమ్మద్ అబిక్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు లోకేష్, నాయకులు రాజారాం, మాణిక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నాయీ బ్రాహ్మణ సంఘం భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలి

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని కానుకుంట గ్రామ నాయీ బ్రాహ్మణ సంఘం భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని శుక్రవారం పాలకవర్గ సమావేశంలో సర్పంచ్ బేకు నీలమ్మ కు నాయిబ్రాహ్మణులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయీ బ్రాహ్మణులు మాట్లాడుతూ.. గ్రామంలో నాయిబ్రాహ్మణ సంఘం భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని పలుమార్లు విజ్ఞప్తి పత్రం అందజేసినప్పటికీ ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా పాలకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నాయిబ్రాహ్మణ సంఘానికి స్థలం కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

సమస్యలు పరిష్కరించాలి

- రెండో రోజుకు గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె..
- ప్రభుత్వం స్పందించకుంటే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరిక









నవతెలంగాణ-హత్నూర

సమస్యల పరిష్కారం కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారానికి రెండోరోజుకు చేరింది. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ న్యాయమైన డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలని లేని యెడల ఉద్యమం ఉధృతం చేస్తామని కార్మికులు హెచ్చరిస్తున్నారు. వారి సమ్మెకు పలుచోట్ల సీఐటీయూ, కేవీపీఎస్ నాయకులు మద్దతు తెలిపి సమ్మెలో పాల్గొన్నారు.

హత్నూర మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. జీవో నెంబర్ 51 సవరించి, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ప్రభుత్వం వెంటనే బడ్జెట్ కేటాయించి వేతనాలు చెల్లించాలని.. పీఆర్సిలో నిర్ణయించిన విధంగా రూ.19000 చెల్లించాలన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు రూ.15,600 చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీలో పనిచేసే ప్రతి కార్మికుడికి ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా గ్రాట్యూటి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ జీవోలను రద్దు చేయాలన్నారు. 8 గంటల పని దినాలను అమలు చేయాలన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించుకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారి హెచ్చరించారు. ఈ నిరసనలో వివిధ గ్రామాల పంచాయతీ కార్మికులు షణ్ముఖ చారి, వెంకటయ్య, అశోక్, ముత్యాలు, ఎల్లయ్య, తిరుపతి, శంకరయ్య,దుర్గమ్మ, శాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : సమస్యలు పరిష్కారానికి న్యాల్‌కల్ మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు సిబ్బందితో సమ్మెబాట చేపట్టారు. ప్రభుత్వం స్పందించేంత వరకు సమ్మె కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలన్నారు.

పుల్కల్ : రెండోరోజు చేపట్టిన సమ్మెలో కార్మికులు మాట్లాడుతూ.. రాత్రి పగలు తేడా లేకుండా పనిచేసినా.. పనికి తగ్గ వేతనం లేదని వాపోయారు. కనీస వేతనం నెలకు రూ.26,000 ఇవ్వాలన్నారు. అలాగే ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ గుర్తింపు కార్డులు వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఈ సమ్మెను విరమించబోమన్నారు. ఈ నిరసనలో పుల్కల్ ఉమ్మడి మండల పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు

సదాశివపేట : సదాశివపేటలో చేపట్టిన పంచాయతీ కార్మికుల సమ్మెకు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పి.అశోక్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలన్నారు. పీఆర్సీ నిర్ణయించినట్టు జీ.ఓ నెం 60 ప్రకారం రూ.19,000 కనీస వేతనం చెల్లించాలన్నారు. జీఓ నెంబర్51 ప్రకారం మల్టిపర్పస్ విధానాన్ని రద్దు చేసి పాత కేటగిరి విధానాన్ని అమలు చేయాలన్నారు. ఈ నిరసనలో గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ జిల్లా కార్యదర్శి కే.దశరథ్, కేవీపీఎస్ మండల కార్యదర్శి ఎన్.మహేష్, మండలాధ్యక్ష కార్యదంష్యులు బుచ్చయ్య, శేఖర్, నాయకులు నాగేష్, రామ్, చందర్, నర్సింలు, రాములు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ నూతన మండలాధ్యక్షులకు సన్మానం

నవతెలంగాణ-నారాయణఖేడ్

ఖేడ్ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులందరికీ మాజీ ఎంపీ సురేష్ షెట్కార్ తన స్వగృహంలో శుక్రవారం ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సురేష్ షెట్కార్ మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక అధికారంలోకి వస్తుందన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు 4 నెలలు కష్టపడి పని చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన, చేయబోయే అభివృద్ధి గురించి ఇంటింటికి తెలియ జేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఏ ఏ పథకాలు తీసుకువస్తుందో ప్రజలకు వివరించాలన్నారు. ప్రతీ కార్యకర్త కాంగ్రెస్ పార్టీకి సైనికుడి లాగా పనిచేయాలన్నారు.

మూడో విడత డిగ్రీ ప్రవేశానికి ఈనెల 14 చివరి తేదీ

నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రభుత్వ, ప్రవేట్ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ డిఓఎస్‌టి మూడో విడత రిజిస్ట్రేషన్లు జులై 1 నుండి ప్రారంభం కాగా.. ఈనెల 14 వరకు గడువు ఉందని ఎల్లంకి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఉపేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. రిజిస్ట్రేషన్ ఫీజు 400 అన్నారు. ఈనెల 14న స్పెషల్ కేటగిరి సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుందన్నారు. 15 వరకు వెబ్ ఆప్షన్ గడువు ఉందన్నారు. ఈనెల 20న సీట్ అలాట్మెంట్ చేస్తారని తెలిపారు. ఆసక్తి గల ఇంటర్మీడియట్ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలియజేశారు.

కౌలు రైతులకు న్యాయం చేయాలి



నవతెలంగాణ-సదాశివపేట

కౌలుదారులనూ రైతులుగా గుర్తించి వారికి న్యాయం చేయాలని రైతు స్వరాజ్య వేదిక, మంజీర రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని కోనాపూర్, ఆరూర్ గ్రామాల్లో శుక్రవారం కౌలు రైతుల అవగాహన మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో మొదట చాలా మంది కౌలు రైతులు మాట్లాడుతూ.. రైతుబంధు, రైతు బీమా, బ్యాంకు లోనులు, ఇతర సబ్సిడీలు తమకు కూడా వర్తింపజేయాలన్నారు. పండించిన పంటలన్నింటికీ కనీస మద్దతు ధరలు అమలు కావాలని, వ్యవసాయం గిట్టుబాటు అయితేనే వ్యవసాయం చేయగలమన్నారు. అనంతరం రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర నాయకులు కొండల్, మంజీర రైతు సంఘం నాయకులు పృధ్విరాజ్, మహిళా రైతుల హక్కుల వేదిక నాయకులు లక్ష్మి ,స్వేచ్ఛా జేఏసీ నాయకులు మట్టం వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. కౌలుదార్లను ప్రభుత్వం రైతులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. త్వరలో సంగారెడ్డిలో జిల్లా కౌలు రైతుల సమావేశం, తర్వాత కౌలు రైతుల హక్కుల కోసం హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద 'కౌలు రైతుల మహా ధర్నా' నిర్వహిస్తామని హెచ్చరించారు.రైతు నాయకులు మాట్లాడుతూ.. కౌలు రైతుల వర్గం వ్యవసాయ రంగంలో చాలా సున్నితమైనదని.. వారిని రైతులుగా గుర్తించటమేగాక ప్రత్యేక సదుపాయం కల్పించాలన్నారు.

నర్సాపూర్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా సుజాత సత్యం

నవతెలంగాణ-హత్నూర

కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షురాలుగా హత్నూర మండలం కొన్యాల గ్రామానికి చెందిన సుజాత సత్యంను నియమించారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు, మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నాగేశ్వరి గురువారం గాంధీ భవన్లో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షురాలుగా ఎన్నికైన సుజాత సత్యం మాట్లాడుతూ.. మహిళల్లో చైతన్యం కలిగిస్తూ నియోజకవర్గంలో యువజన సంఘాలను, మహిళా కాంగ్రెస్ కమిటీలను వేస్తూ ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ అధికారం రావడానికి కోసం శాయశక్తుల కృషి చేస్తానన్నారు. పార్టీ నియమ నిబంధనలకు లోబడి పని చేస్తానన్నారు. ఈ అధ్యక్ష పదవి రావడానికి సహకరించిన టీపీసీసీ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆంజనేయ గౌడ్, టీపీసీసీ నాయకులు రవీందర్ రెడ్డి, తూర్పు నిర్మల జయప్రకాష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధారాణి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు కృష్ణా ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి



నవతెలంగాణ-కంది

గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మండల కేంద్రంలోని కంది గ్రామ శివారులో శుక్రవారం తెల్లవారు జామున జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 25-30 ఏండ్ల మధ్య వయస్సు ఉన్న ఓ యవకుడిని ఉన్న కింగ్స్ దాబా-1 దగ్గర సంగారెడ్డి నుంచి హైద్రాబాద్ వైపు వెళుతున్న గురుతెలియని వాహనం బలంగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని.. మృతదేహాన్ని ప్రభుత్వ హాస్పత్రికి తరలించినట్టు ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మృతిని సమాచారం తెలిస్తే.. రూరల్ పోలీస్ స్టేషన్‌ను 8712656746, 8919785080, 8712656719 నెంబర్ల ద్వారా సంప్రదించాలన్నారు.

కనీస వేతనం కోసం రాష్ట్ర వ్యాప్త పోరాటం



నవతెలంగాణ-జిన్నారం, ఐడిఏబొల్లారం

కార్మిక శ్రేణుల కనీస వేతనం రూ.26 వేల అమలు కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేయనున్నట్టు సంగారెడ్డి జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షులు కే.రాజయ్య పేర్కొన్నారు. జిన్నారం మండలం కాజిపల్లి పారిశ్రామిక వాడలో శుక్రవారం కనీస వేతనాల పోస్టర్‌ను కార్మిక శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కే.రాజయ్య మాట్లాడుతూ.. కాలం చెల్లిన, కాల పరిమితి ముగిసిన జీవోలన్నింటినీ వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు. గడిచిన 10 ఏండ్ల కాలం నుంచి కనీస వేతనాల జీవోలు సవరించకపోవడం అన్యాయమన్నారు. సమకాలీన సమాజంలో ధరలు అనేక రెట్లు పెరుగుతున్నా.. కార్మికుల జీతం మాత్రం పెరగట్లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక రంగం శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని.. వెంటనే జీవోలను సవరిస్తూ కనీస వేతనాన్ని రూ.26,000గా నిర్ణయించాలన్నా. లేనిపక్షంలో కనీస వేతనాలు పెంపుదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం సీఐటీయూ ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. కనీస వేతనాలు అమలులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా కొనసా గుతున్న సీఐటీయూ జీపుజాత యాత్ర నేడు జిన్నారం మం డలంలో ప్రవేశిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి,శేఖర్, ప్రభాకర్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నిధుల్లేక గ్రామాన్ని అభివృద్ధి చేయలేకపోతున్నాం

- కానుకుంట సర్పంచ్ బేకు నీలమ్మ..

నవతెలంగాణ-గుమ్మడిదల

సరైనన్నీ నిధుల్లేకపోవడంతో గ్రామాన్ని అభివృద్ధి చేయలేకపోతున్నామని మండల పరిధిలోని కానుకుంట సర్పంచ్ బేకు నీలమ్మ పాలకవర్గ సమావేశంలో అసహనం వ్యక్తం చేశారు. మండలానికి ఎన్నో నిధులు ఇస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చెబుతున్నప్పటికీ.. కానుకుంట గ్రామానికి మాత్రం నిధుల్లేక అండర్ గ్రౌండ్ మురికి కాలువలు, తాగునీటి పైప్లైన్ సమస్య అలాగే ఉందన్నారు. కాలనీల్లో సీసీరోడ్ల నిర్మాణంలో వెనుక పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగు నెల క్రితం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసినప్పటికీ ఏఈఎంబిలు చేసి సబ్మిట్ చేసిన పనుల నిధులు ఇప్పటివరకు రాక ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు మండల సర్వసభ్య సమావేశాల్లో ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి నిధులు ఇవ్వకపోవడంతో అభివృద్ధిలో వెనుకబడుతున్నామన్నారు. ఇకనైనా మంచి మనసుతో ఆలోచించి కానుకుంట గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలని మండల ప్రజా ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉపాధ్యక్షురాలు నక్క మంజుల, వార్డు సభ్యులు కుమ్మరి వెంకటేష్, నక్క విశాల్ గౌడ్,నక్క అనిత, తుడుము లావణ్య, నీరుడి భాగ్యశ్రీ, వినోద, మంజూరు, కార్యదర్శి పద్మ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పేద ప్రజల ఆశాజ్యోతి తూర్పు జయప్రకాశ్ రెడ్డి

- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ
- ఘనంగా జగ్గారెడ్డి పుట్టినరోజు వేడుకలు



నవతెలంగాణ-సదాశివపేట

'ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్ రెడ్డి(జగ్గారెడ్డి) పేద ప్రజల ఆశాజ్యోతి సంగారెడ్డి' అని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ అన్నాడు. ఎమ్మెల్యే జగ్గారెడ్డి పుట్టినరోజు సందర్భంగా పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీ చౌక్ వద్ద పార్టీ శ్రేణులతో కలిసి సత్యనారా యణ కట్ చేసి మిఠా యిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి ఎమెమ్మెల్యే జగ్గారెడ్డితోనే సాధ్యమవుతుందన్నారు. రానున్నది కాంగ్రెస్ రాజ్యమే అని ధీమా వ్యక్తం చేశారు. ఇలాంటి పుట్టి నరోజులు మరెన్నో చేసుకోవాలంటూ.. ఉన్నత పద వులు చేప ట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు కంది కృష్ణ, దిద్దిగి నాగేష్, విష్ణువర్ధన్ రెడ్డి, సజ్జి రాఘవేందర్, రమేష్, మహిళా కాంగ్రెస్ నాయకులు ఆకుల శోభ స్వరూప, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

భారీ వాహనాలు రాకుండా నియంత్రించాలి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో బొల్లారం మున్సిపల్ రోడ్లు ధ్వంసమవడమే గాక తరచూ ప్రమాదాలు జరగుతున్నాయని.. భారీ వాహనాలను ఈ రోడ్లపైకి రాకుండా నియంత్రించాలని బొల్లారం సిఐ నయీముద్దీన్‌కు బొల్లారం మున్సిపల్ అఖిలపక్ష నాయకులు శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. మున్సిపాల్టీలోని ప్రధాన చౌరస్తా రహదారిపై భారీ వాహనాల తాకిడికి రహదారి గుంతలుగా మారుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాబట్టి భారీ వాహనాల రాకపోకలను నియంత్రించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లారం బీజేపీ పార్టీ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి,బి.ఆర్.టి.యు రాష్ట్ర నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, సీఐటీయూ నాయకులు రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.



IN THE COURT OF THE HON'BLE IV ADDL. DISTRICT JUDGE AT SANGAREDDY
A.S.No. 42 of 2021

Between:-
Syed Fareeduddin and others ...Appellants
AND
Gajja Naveen Kumar ...Respondent

NOTICE

To
Gajja Naveen Kumar S/o.
G. Bikshapathi, aged about 34 years; Occ: Business, R/o. H.No.5-1-36/9/A, Saimanik Nagar, Sangareddy Town & District.
...Respondent

Whereas, the appellants filed the appeal suit vide A.S.No.42 of 2021 against you, aggrieved by the Judgment and decree passed in O.S.No.179 of 2012 on the file of Hon'ble Senior Civil Judge at Sangareddy and the said appeal suit is now stands posted on 17-08-2023 for your appearance.

Hence, you are hereby informed to appear before the Hon'ble IV Addl. District Judge at Sangareddy on 17-08-2023 at 10.30 a.m., either in person or though counsel, failing which, the matter will de decided ex-parte as per law.

(By order of the Court)
(C. NARSING RAJ)
Advocate,
Sangareddy

IN THE COURT OF THE HON'BLE II ADDL DIST JUDGE, AT: SANGAREDDY
E.P.No 89 of 2019
In
ARC.No. 43 of 2017

Between:
M/S.Shriram City Union Finance ltd,Sangareddy Branch, Rep.By its authorised signatory N.Srinivas, S/o Abhireddy, Age:43 Years, Occ:Recovery Divisional Manager ....Decree-Holder
And
Talka Vijaya Laxmi & others .... Judgement-Debtors


J.Dr No.3.
1 M.Kiran kumar, S/o. M.Danaiah, Aged:54 Years,R/o H.No.5-8-134/8/57,Shanthi nagar, Sangareddy Town & Dist.9441489227.

Sir,
Please take notice that the above Decree Holder finance company has filed a suit aganist you and 3 others, for recovery of many of Rs.7,58,362/- with costs and interest before the Hon'ble II Addl Dist Judge, at: Sanga reddy,the said matter posted for your appearance and counter if any, on 17-08-2023,at about 10-30 A.M.

Therefore you are hereby required to you attend before the Hon'ble II Addl Dist Judge, at;Sangareddy, Either personally or through your counsel on 17-08-2023 ,at about 10-30 A.M filling which matter will be decided in your absence. Hence this notice.

CH.BHOOPATHI
Advocates,Sangareddy.
Place: Sangareddy
Date:07-07-2023

నవతెలంగాణ 3
మెదక్
శనివారం 08 జులై 2023



పర్యావరణ పరిరక్షణకు అందరు కృషి చేయాలి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించి పర్యావరణాన్ని కాపాడాలని సర్పంచ్ చింతల మమత రవిముదిరాజ్, ఉపసర్పంచ్ వెంకటేష్‌యాదవ్‌లు పేర్కొన్నారు. శుక్రవారం 9వ విడత హరిత హారంలో భాగంగా గ్రామంలో అవెన్యూ ప్లాంటేషను గ్రామ చెరువు కట్ట వద్ద చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అటవీ సంపద లేక పోవడంతో పర్యావరణం పూర్తిగా నష్టపోయి వాయు కాలుష్యం పెరిగిపోయిందన్నారు. దాంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అటవీ సంపదను పెంచి పర్మావరణ పరిరక్షణ కోసం హరితహారం కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ప్రతి ఒక్కరు మొక్కలను నాటడమే కాకుండా నాటిన ప్రతి మొక్క బ్రతికే విధంగా ప్రజలు దత్తత తీసుకుని రక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పోస్ట్ ఆఫీస్ ఆధ్వర్యంలో పాలసీల మేళ

నవతెలంగాణ-పెద్దశంకరంపేట



ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ గ్రూప్ ఆక్సిడెంట్ గార్డ్ 6కే కాంటెస్ట్‌లో భాగంగా సంగారెడ్డి పోస్టల్ డివిజన్ పరిధిలోని బూరుగుపల్లి గ్రామంలో శుక్రవారం గ్యాగ్ పాలసీల మేళ నిర్వహించారు. మెదక్ జిల్లా పెద్దశంకరంపేట మండలం బూరుగుపల్లి గ్రామంలో నిర్వహించిన మేళాకు మాజీ సర్పంచ్ కరణం బాల సరస్వతి సత్యనారాయణ దాత సహాయంతో మేళా విజయవంతమైంది. కేవలం వార్షిక ప్రీమియం రూ.399 లకే రూ.10 లక్షల ఇన్సూరెన్స్ అందించే టాటా, బజాజ్ గ్రూప్ ఆక్సిడెంట్ పాలసీలను దాత సహాయంతో సుమారు 26 మంది కస్టమర్లకు పాలసీలు చేయించారు. ఈ మేరకు కస్టమర్లు మాజీ సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మక్త లక్ష్మాపూర్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ మానయ్యా, మూసాపేట్ బిపిఎం కృష్ణవేణి రాఘవేందర్ , గ్రామ పెద్దలు జనార్ధన్ కోటయ్య రవి నారాయణ తదితరులు పాల్గొన్నారు. సంగారెడ్డి డివిజన్ పోస్టల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మేళాకు గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభించింది.

ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ-వెల్దుర్తి



ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను మాసాయిపేట మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మాదిగ జర్నలిస్టుల ఫోరం నాయకులు చేపూరు విజయకుమార్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మాసాయిపేట యాదగిరి మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రకాశం జిల్లా ఈద్ ముడి గ్రామంలో 20 మందితో మొదలై ఇప్పుడు జాతీయస్థాయికి ఎదిగిందన్నారు. గుండె జబ్బుల చిన్నారులకు ప్రభుత్వమే ఉచితంగా శాస్త్ర చికిత్సలు జరిపించాలని డిమాండ్ చేస్తూ జరిగిన పోరాట ఫలితంగానే ఆరోగ్యశ్రీ పథకం వచ్చిందన్నారు. వికలాంగుల, ఒంటరి మహిళ, వితంతువు, వృద్ధులకు పింఛన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ జరిగిన పోరాటాల ఫలితంగానే పింఛన్లు పెరిగాయన్నారు. స్థానిక సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, ఎంపీటీసీ సిద్ధిరాములు గౌడ్‌లు మాట్లాడుతూ కృష్ణమాదిగ ఉద్యమంతోనే సమాజంలోని అట్టడుగు వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాగేశ్ ఎర్రస్వామి గుడి రమేష్ ఏర్పుల పరమేష్ ముక్కా యాదగిరి ఎర్రదశరథ సంతోష్ గుడ్డు విట్టల్ భాను డేవిడ్ నారాయణ ముక్క భరత్ పాల్గొన్నారు

16 నుంచి తూప్రాన్‌లో ఆషాఢమాస బోనాల ఉత్సవాలు

- మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవెందర్‌గౌడ్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



తూప్రాన్ మున్సిపల్ పరిధిలో ఆషాఢ మాస శ్రీ ఉజ్జయిని మహంకాళీ బోనాల ఉత్సవాలను ఈ నెల 16 నుంచి 18 వరకు వైభవంగా నిర్వహించనున్నట్టు మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవెందర్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ కేంద్రంలో ఉజ్జయిని మహంకాళీ బోనాల ఉత్సవాల నిర్వహణకై గ్రామ పెద్దలు, పనిబాటల వారితో మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవెందర్‌గౌడ్ అధ్యక్షతన సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు పురోహితులు బిదురు రాజుపంతులు సూచనలతో ఈ నెల 16న అమ్మవారికి బోనాలు, 17న గావు రంగాలు, 18న మంగళవారం గౌరమ్మ పూజలు, ఒగ్గుకథలు ఉంటాయని తెలిపారు. తూప్రాన్‌లో నిర్వహించే బోనాల జాతర ఉత్సవాలకు మున్సిపల్ పరిధిలో నుంచే కాక ఇతర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరవుతారని ఎవరికి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలతో ఉత్సవాలను నిర్వహించనున్నట్టు చైర్మన్ తెలిపారు. ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని చైర్మన్ బొంది రాఘవెందర్‌గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కౌన్సిలర్లు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలు విడుదల

- 84.85 శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-మెదక్

పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. ఎస్ఎస్సి బోర్డు అధికారులు ఫలితాలు విడుదల చేసిన పరీక్షా ఫలితాల్లో జిల్లా వ్యాప్తంగా మొత్తం 84.85 ఉత్తీర్ణత శాతం సాధించినట్లు డీఈవో రాధాకిషన్ పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 937 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా, 795 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఈ ఫలితాల్లో బాలికలు 88.54 శాతం, బాలురు 82.99 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు. మార్కులు తిరిగి లెక్కింపు కోరుకునే విద్యార్థులు సబ్జెక్టుకు రూ. 500 చొప్పున ఈ నెల18 వరకు ఎస్బిఐ బ్యాంకు ద్వారా 0202-01-102-06-800 హెడ్ ఆఫ్ అకౌంట్ నందు చలాన్ ద్వారా చెల్లించి, దరఖాస్తులను పాఠశాల విద్యాశాఖ కార్యాలయానికి పంపించాలని తెలియజేశారు. రివెరిఫికేషన్, జవాబు పత్రాల నకలి కొరకు ఒక్కొక్క సబ్జెక్టుగా రూ. 1000 చొప్పున ఎస్బిఐ బ్యాంకు ద్వారా 0202-01-102-06-800 హెడ్ ఆఫ్ అకౌంట్ నందు చలానా చెల్లించి వాటిని ఈ నెల 18 వరకు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

తహసీల్దార్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ స్వప్నను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు శాలువాతో సన్మానించారు. చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్ తహసీల్దార్‌కు శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

బీసీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

- ప్రతి నెల 15వ తేదీన నియోజకవర్గ స్థాయిలో లబ్ధిదారులకు ఆర్థిక సాయం
- కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ- మెదక్




బిసి వృత్తుల వారికి ఆర్థిక సహాయం అందించే లక్ష రూపాయలు పూర్తిగా సద్వినియోగమై యూనిట్లు చక్కగా నడిచేలా చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఎంపిడిఓలు, మునిసిపల్ కమీషనర్లు, మండల ప్రత్యేకాధికారులను ఆదేశించారు. శుక్రవారం అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ జిల్లాలో దశలవారీగా ప్రతి నెల 15 తేదీన నియోజకవర్గ స్థాయిలో 200 నుంచి 300 వరకు లబ్దిదారులకు బిసి బందు ఆర్థిక సహాయం అందించనున్నామన్నారు. ఇందుకు సంబంధించిన లబ్దిదారుల జాబితాను ముందస్తుగా శాసనసభ్యులకు అందజేసి వారి ఆమోదంతో జెడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ల సమక్షంలో కార్యక్రమం ఏర్పాటుచేసి లబ్దిదారులకు మంజూరు ఉత్తర్వులు, చెక్కులను అందించేలా కార్యాచరణ రూపొందించుకోవాలని ఎంపిడిఓలకు సూచించారు. కుల వృత్తుల వారు ఆర్థికంగా బలోపేతానికి ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా ఇస్తున్న లక్ష రూపాయలను లబ్దిదారులు వృత్తికి సంబంధించిన పనిముట్లు కొనుగోలు చేయుటకు, వ్యాపారాన్ని అభివృద్ధి పరచుకొనుటకు మాత్రమే ఉపయోగించుకునేలా చూడాలని, వృధా ఖర్చులు చేయరాదని సూచించారు. నిధులు ఇతర కార్యకలాపాలకు లేదా వ్యక్తిగత అవసరాలకు వినియోగించుకుంటే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కుల వృత్తుల వారు యూనిట్లు త్వరితగతిన గ్రౌండింగ్ చేసుకునేలా పర్యవేక్షిస్తూ, యూనిట్లు సమర్థవంతంగా నిర్వహించుకునేలా మెళకువలు నేర్పి లాభాలబాటలో పయనించేలా చూడాలన్నారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో మండల ప్రత్యేకాధికారులు, ఎంపిడిఓలు, మునిసిపల్ కమీషనర్లు, బిసి అభివృద్ధి అధికారి శంకర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

జులై 17న కలెక్టరేట్ వద్ద నిరసన దీక్ష

- యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి టీ. లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-సంగారెడ్డి



గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయుల ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద ఈ నెల 17న నిరసన దీక్షను చేపడుతున్నామని యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి టీ. లక్ష్మారెడ్డి తెలిపారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లాలోని సంగారెడ్డి, కంది గురుకుల పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా టి.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గురుకుల పాఠశాలల ఉపాధ్యాయులకు పారిటీ స్కేల్స్,హెల్త్ కార్డ్స్ ఇవ్వాలన్నారు. పని భారం తగ్గించాలని, అధికారుల వేధింపులు ఆపాలని తదితర డిమాండ్స్‌తో జూలై 17న నిరసన దీక్షలు చేపడుతున్నామన్నారు. సమస్యల పరిష్కారం కాకపోతే హైదరాబాదులో మహాధర్నా చేపడతామని తెలిపారు. ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో హాజరై నిరసన దీక్షను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సాయిలు, కంది మండల ప్రధాన కార్యదర్శి ఆర్. సింహాచలం, సంగారెడ్డి మండలం అధ్యక్షులు యం. విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.

రెండవ రోజు కొనసాగిన పంచాయతీ కార్మికుల సమ్మె

- సంఘీభావం తెలిపిన సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం
- గ్రామ సేవకులు అధ్యక్షుడు తిక్కల పోచయ్య

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆసిఫ్ డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పంచాయతీ కార్మికుల సమ్మె రెండవ రోజుకు చేరుకుంది. శుక్రవారం మనోహరాబాద్ మండల కేంద్రంలో సమ్మెలో కూర్చున్న గ్రామ పంచాయతీ కార్మికులకు తీన్మార్ మల్లన్న టీం సభ్యులు యాదగిరిగౌడ్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆసిఫ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులకు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి కేటగిరీల వారిగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పలు మార్లు వినతి పత్రాలను ఇచ్చినప్పటికి ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు. దాంతో సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాపితంగా సమ్మెను చేపట్టినట్టు తెలిపారు. ప్రభుత్వం వెంటనే కార్మికుల సమస్యలపై స్పందించి సమస్యలను పరిష్కరించాలని ఆసిఫ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మనోహరాబాద్ మండలంలోని అన్ని గ్రామపంచాయతీల కార్మికులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు ప్రవీణ్, మల్లేశం, బత్తుల రాములు, రవి, కిషన్, శ్యామల, తిరుమల్,రాజవ్వ ఏసు, ఇందిరా, నరసవ్వ, రాజవ్వ, కారోబార్ కొండల్ రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యల పరిష్కారానికి చేస్తున్న సమ్మెలో భాగంగా శుక్రవారం రెండో రోజు కొనసాగింది. పంచాయతీ కార్మికుల సమ్మెకు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ సమస్యలు పరిష్కారమయ్యేవరకు నిరవధిక సమ్మె కొనసాగించాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీ ఏ అధికారి అయిన ప్రజాప్రతినిధి





అయిన ఒత్తిళ్ళకు గురి చేస్తే జంకకుండా సమ్మెలో పాల్గొనాలన్నారు. పోరాటం చేస్తే భవిష్యత్తు పూలబాటవుతుందన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు గ్రామ సేవకుల అధ్యక్షుడు తిక్కల పోచయ్య మద్దతు తెలిపారు. కార్మికులకు అండగా ఉంటామన్నారు.

13న విద్యాసంస్థలు బంద్

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్, తూపాప్రాన్ డివిజన్ కార్యదర్శి కార్తీక్

నవతెలంగాణ-పెద్దశంకరంపేట/టేక్మాల/నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)/మెదక్

ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ చేయడంతో పాటు విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 13వ తేదిన విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నామని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్, తూప్రాన్ డివిజన్ కార్యదర్శి కార్తీక్, మెదక్ పట్టణ కార్యదర్శి అజయ్ కుమార్‌లు తెలిపారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ , లెక్చరర్స్ పోస్టులను భర్తీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రియంబర్స్మెంట్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 13న విద్య సంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని వారు కోరారు. విద్యాసంస్థలు ప్రారంభమై 25 రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలను పూర్తిస్థాయిలో పంపిణీ చేయలేదన్నారు. అలాగే రెండు జతల యూనిఫాం అందజేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. పెండింగ్‌లో ఉన్న



పాఠ్య పుస్తకాలను తక్షణమే పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అక్షయపాత్ర భోజనాన్ని రద్దుచేసి మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు కేటాయించాలని కోరారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ బడులను మన ఊరు మనబడి పథకం కింద చేర్చి పాఠశాలన్నింటిని అభివృద్ధి చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలన్నారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలకు కిట్స్ పంపిణీ చేయాలన్నారు. పెరిగిన ధరలకు అనుకూలంగా మిస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్లు లేక అనేక



ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్లను నియమించాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అందించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తూ చలో హైదరాబాద్ కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరుణ్, శ్రీశైలం, భుమేష్, యాదయ్య, విజయ్, నరేందర్, రాజు, కరుణాకర్ తదితులున్నారు.





నేడు జిల్లాలో మంత్రి హరీశ్ రావు పర్యటన

- పోడు భూములు, ఇళ్ళ స్థలాల పట్టాల పంపిణీ
- ఏర్పాట్లు పూర్తిచేయాలని సూచించిన కలెక్టర్

నవతెలంగాణ-మెదక్

మెదక్ జిల్లాలోని అర్హులైన గిరిజనులకు పోడు భూముల పట్టాలు, గిరిజనులకు ఇళ్ల స్థలాల పట్టాలు అందజేతతో పాటు పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు శనివారం రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖా మంత్రి టి.హరీష్ రావు పర్యటించనున్నారని, అందుకు తగిన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్‌లో ఆర్డిఓలు, సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ శనివారం ఉదయం 10 గంటలకు నర్సాపూర్ లోని సాయి కృష్ణ ఫంక్షన్ హాల్లో జిల్లాలో అర్హులైన గిరిజనులకు పోడు పట్టాలు మంత్రి అందజేయనున్నట్లు తెలిపారు. ఆ తరువాత ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నర్సాపూర్, శివంపేట్ మండలాల జర్నలిస్టులకు ఇండ్ల పట్టాలు



అందజేయనున్నారని, ఇందుకు సంబంధించి పట్టాలు సిద్ధం చేయాలని జిల్లా గిరిజన సంక్షేమాధికారి, తహశీల్దార్లకు సూచించారు. అనంతరం పాపన్నపేట మండలం ఏడుపాయలలో నిర్మించిన మూడు బ్రిడ్జిలు, సిసి రోడ్డును, బాచారంలో నిర్మించిన రెండు పడకల గదుల ఇళ్లను ప్రారంభిస్తారని, ఇందుకు సంబంధించి తగు ఏర్పాట్లు చేయాలని నీటిపారుదల ఈఈ, పంచాయత్ రాజ్ ఈఈలను ఆదేశించారు. అనంతరం మెదక్ పట్టణం జిల్లా ప్రభుత్వాసుపత్రిలో ఉపశమన సంరక్షణ కేంద్రం, ఎంసీడి క్లినిక్‌ను, పోలీస్ క్వార్టర్స్ ను మంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, రమేష్, డిఆర్డిఓ శ్రీనివాస్, నర్సాపూర్ ఆర్డిఓ శ్రీనివాసులు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, పంచాయత్ రాజ్ ఈఈ సత్యనార్యనారాయణ రెడ్డి, నీటిపారుదల ఈఈ శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్ వెంకటగోపాల్, డాక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ధర్నా



నవతెలంగాణ-మెదక్ టౌన్

మాదిగ దండోరా ఎమ్మార్పీఎస్ 29 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ జన్మదినం పురస్కరించుకొని ఎంఆర్‌పీఎస్ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం మెదక్ ఐబి నుంచి నాయకులు బయలుదేరి మెదక్ మున్సిపల్ కార్యాలయం వరకు డప్పు చప్పుళ్లతో ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్‌కు సంబంధించిన కాంప్లెక్స్ దుకాణాల బినామీలను వెంటనే రద్దు చేసి కొత్తవారికి నిరుద్యోగులకు దుకాణాలు రెండోసారి ఓపెన్ యాక్షన్ టెండర్ల ద్వారా కేటాయించాలని, నిరుద్యోగ యువజన సంఘాల ఐక్య కార్యచరణ సమితి నాయకులు డిమాండ్ చేశారు. మెదక్ మున్సిపల్ అధికార పాలకవర్గ మొండి పరిపాలన నిర్లక్ష్య వైఖరి నశించాలంటూ నినాదాలతో కార్యాలయం వద్ద నిరుద్యోగులు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో ధర్నా చెయ్యడం చేశారు. 45



సంవత్సరాలుగా దుకాణాలను రద్దు చేయకుండా బినామీ వ్యాపారస్తాలను కాపాడుతున్న మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ విధుల నుంచి తప్పుకోవాలని జిల్లా కలెక్టర్ తగిన చర్య తీసుకుని కమిషనర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు. దుకాణాల టెండర్లు వేయకుండా జాప్యానికి కారణమైన కమిషనర్ చైర్మన్, సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలని కోరారు. ఏదేమైనా టెండర్లు పిలవాలని లేనియెడల నిరసనలు, ధర్నాలు, ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మున్సిపల్ పాలకవర్గం మొద్దు నిద్రలో నుంచి మేల్కోవాలన్నారు. నిరుద్యోగ యువజన సంఘాల ఐక్యకా ర్యాచరణ సమితి నాయకులు బాలరాజ్ ప్రవీణ్, గోపాల్ నాయక్, ప్రభాకర్, సైదుల్, బాలు, నరేందర్, నాగరాజ్, సుమన్, సుందర్, సుధీర్, సుధాకర్, మహేష్, అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు.

రాహుల్‌ను చూస్తే మోడీకి వణుకు

- గుజరాత్ హైకోర్టు తీర్పు మోడీ విధానాలకు నిదర్శనం
- బీజేపీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన టీపీసీసీ అధికార ప్రతినిధి

నవతెలంగాణ-మెదక్

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని చూస్తే ప్రధాన మంత్రి మోడీకి వణుకు పుడుతుందని తెలంగాణ పీసీసీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ వ్యాఖ్యానించారు. శుక్రవారం గుజరాత్ హైకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ మెదక్ పట్టణంలోని హెడ్ పోస్టాఫీసు వద్ద కాంగ్రెస్ శ్రేణులు బీజేపీ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ సంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ న్యాయ వ్యవస్థపై పెత్తనం చేస్తూ రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా తీర్పులు వచ్చేలా ప్రభావితం చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం న్యాయ



వ్యవస్థలో జోక్యం చేసుకుంటూ ప్రతిపక్ష నేతలకు వ్యతిరేకంగా తీర్పులు వచ్చేలా ప్రభావితం చేస్తున్నట్లు పేర్కొన్నారు. నరేంద్ర మోడీ విధానాలు కార్పోరేట్లకు కొమ్ము కాసేలా ఉన్నాయన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, పేద ప్రజల కోసం పని చేసే నిఖార్సయిన నేత రాహుల్ గాంధీ మాత్రమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నశంకరంపేట వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, ఎంపీటీసీ గొండ స్వామి, సీనియర్ కాంగ్రెస్ నేతలు స్వామి, నాగిరెడ్డి, విక్రం, జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా అధ్యక్షుడు షేక్ సల్మాన్, పట్టణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు సంజీవ్, బబ్లూ, సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు నరేందర్, నవీన్, నాయకులు ఆమేర్, తేజ పాల్గొన్నారు.

బీజేపీ హయాంలో ప్రజాస్వామ్యానికి తూట్లు

- కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ -పాపన్నపేట

బీజేపీ హయాంలో ప్రజాస్వామ్య వ్యవస్థ తలదించుకునే విధంగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని కాంగెగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఏడుపాయల కమాన్ వద్ద మండల పార్టీ అధ్యక్షులు గోవింద్ నాయక్ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్యం వ్యవస్థ తలదించుకునే విధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధీనంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. ఏ తప్పు చేయకుండానే రాహుల్ గాంధీపై కక్ష సాధింపు చర్యగా అనర్హత వేటు వేసి పైసాచిక ఆనందాన్ని బీజేపీ అనుభవిస్తుందన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలోని న్యాయ వ్యవస్థ, శాసన వ్యవస్థలతో



భావ ప్రకటన స్వేచ్ఛను, పత్రికా స్వేచ్ఛలను హరించి, ప్రజాస్వామ్య వ్యవస్థకు బదులుగా నియంత పాలనను కొనసాగిస్తున్నారన్నారు. దేశ అత్యున్నత స్వాతంత్ర్య వ్యవస్థలను తన ఆధీనంలోకి తెచ్చుకొని అరాచక పాలనను కొనసాగిస్తున్నారన్నారు. ప్రతి పక్ష నేతగా అక్రమ సంపద గురించి మాట్లాడితే రాహుల్ గాంధీపై వేసిన రెండు సంవత్సరాలు అనర్హత వేటును సవాల్ చేస్తూ గుజరాత్ హైకోర్టులో రాహుల్ గాంధీ రివ్యూ పిటీషన్ వేస్తేఈ, రివ్యూ పిటిషన్‌ను విచారించకుండానే తిరస్కరించడం రాజకీయ కక్ష సాధింపు చర్యగానే భావించాల్సి వస్తుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ జెండా ఎగురడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్ రెడ్డి, సతీష్, రమేష్, నాగరాజు, ఖలిం, అబేద్, యదగౌడ్,రవి,శ్రీనివస్,దుర్గయ్య, కిష్టయ్య, అంర్య, చందర్, ఇతరులు పాల్గొన్నారు.

నేడు పోడు భూముల పట్టాల పంపిణీ

- ఎమ్మెల్యే మదన్ రెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ కళ్యాణ మండపంలో శనివారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమం ఉంటుందని. ఎమ్మెల్యే మదన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నర్సాపూర్ నియోజకవర్గంలోని 403 మంది లబ్దిదారులకు పోడు భూముల పట్టాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి హరీష్ రావు హాజరై లబ్దిదారులకు ఆయన చేతుల మీదుగా పట్టాల పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి లబ్దిదారులు తప్పకుండా హాజరు కావాలని ఆయన కోరారు. అనంతరం నర్సాపూర్ సాయి కృష్ణ కళ్యాణ మండపంలో శనివారం జరిగే పోడు భూముల పట్టాల కార్యక్రమాన్ని ఉన్నందున .జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ తో కలిసి ఎమ్మెల్యే ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ గౌరై వెంకట్ రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భోగచంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు పంబల బిక్షపతి, నాయకులు నాగరాజు, నర్సింగ్ నాయక్, తదితరులు ఉన్నారు.



భార్యపై హత్యాయత్నం కేసులో భర్తకు పదేళ్ల జైలు

- జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

నవతెలంగాణ-మెదక్

భార్యపై హత్యాయత్నం చేసిన ఘటనలో భర్తకు పదేళ్ల జైలు శిక్షతో పాటు రూ. 2 వేల జరిమానా విధిస్తూ మెదక్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి జితేందర్ తీర్పునిచ్చినట్లు జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎస్పి మాట్లాడుతూ రేగోడు పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్దూరి సరితకు 2006లో గజవాడ గ్రామానికి చెందిన మల్లారెడ్డితో వివాహం జరిగినట్లు తెలిపారు. భర్త ఇల్లరికం వచ్చిన తర్వాత ఏడాది పాటు సంసారం సాఫీగా సాగినట్లు తెలిపారు. తాగుడుకు బానిసైన భర్త మల్లారెడ్డి చీటికిమాటికి భార్యను కొట్టేవాడని పేర్కొన్నారు. వివాహం జరిగిన ఏడేళ్లకు కుమారుడు జన్మించినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టినా ప్రవర్తన మారలేదని, భార్యను తరచూ శారీరకంగా, మానసికంగా వేధించేవాడని తెలిపారు. 2022 సెప్టెంబర్ 6న పొలం నుంచి ఇంటికి వెళ్తున్న భార్య గొంతుపై బ్లేడుతో రెండుసార్లు కోసినట్లు తెలిపారు. కింద పడిపోయిన భార్య అరుచుకుంటూ పక్క పొలాల్లోకి పరిగెత్తగా స్థానిక రైతులు గమనించి ప్రథమ చికిత్స కోసం నారాయణఖేడ్ ఆసుపత్రికి తరలించారని, అక్కడ నుంచి మెరుగైన చికిత్స కోసం సంగారెడ్డిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు వివరించారు. తనను మానసికంగా, శారీరకంగా హింసించి, చంపాలనే ఉద్దేశ్యంతో హత్యా ప్రయత్నం చేసి పారిపోయిన తన భర్త పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కోరుతూ భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు రేగొడు పోలీసులు కేసు నమోదు చేసి సాక్ష్యాదారాలను కోర్టులో నివేదించినట్లు తెలిపారు. సాక్ష్యాదారాలను పరిశీలించిన మెదక్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి జితేందర్ శుక్రవారం ఈ కేసులో నిందితుడైన నేరస్థుడు మద్దూరి మల్లారెడ్డికి 10 ఏళ్ల కఠిన కారాగార జైలు శిక్షతో పాటు రూ. 2 వేల జరిమానా విధించినట్లు తెలిపారు. కేసు విచారణ అధికారులుగా పి.రాజ్‌కుమార్ (పిపి), అల్లాదుర్గ్ సిఐ ఎం.జార్జ్, రేగొడ్ ఎస్ఐ సత్యనారాయణ, ఎస్ఐ కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ విట్టల్, కోర్ట్ కానిస్టేబుల్ కృష్ణ, కోర్ట్ కానిస్టేబుల్ వినోద్ కేసు యొక్క పూర్తి సాక్ష్యాదారాలను సేకరించి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఎస్పి వారిని అభినందించారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు ఎస్ఎఫ్ఐ మద్దతు

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొండం సంజీవ్ కుమార్



నవతెలంగాణ-నంగునూరు

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ కుమార్ డిమాండ్ చేశారు. నంగునూరు ఎంపీడీవో కార్యాలయం ఎదుట జీపీ కార్మికుల సమ్మె శుక్రవారం రెండో రోజుకు చేరుకుంది. సమ్మెకు ఎస్ఎఫ్ఐ పక్షాన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సంజీవ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల వల్లనే గ్రామం పరిశుభ్రంగా ఉంటుందన్నారు. అలాంటి గ్రామ పంచాయతీ కార్మికుల వేతనం పెంచాలని, ఉద్యోగ భద్రత ఇవ్వాలని, కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

నవతెలంగాణ

4

సిద్దిపేట

శనివారం 08 జులై 2023



రాహుల్ గాంధీపై మోడీ కుట్రపూరితమైన కేసులు

- పీఎం మోడీ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

రాహుల్ గాంధీపై నరేంద్ర మోడీ కుట్రపూరితమైన కేసులు పెడుతూ కింది కోర్టు ఇచ్చిన తీర్పును కొనసాగే విధంగా సూరత్ హైకోర్టులో కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని నిరసిస్తూ శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలో కాంగ్రెస్ నాయకులు పిఎం నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. .ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాహుల్ గాంధీని పార్లమెంటుకు రాకుండా అడ్డుకోవడం కోసం టీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. దేశంలో రాష్ట్రంలో ఎన్నో పెండింగ్ కేసులు ఉండగా అతి ఉత్సాహంతో బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బంక చందు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, కౌన్సిలర్స్ భూక్య సరోజన, వల్లపు రాజు , విద్యాసాగర్ మారుపాక గణేష్ , ముడిక ప్రశాంత్ ,పోగుల రాజ్ కుమార్, పంపరి సంపత్, చుంచు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ సాధించేవరకు ఉద్యమాన్ని ఆపేదిలేదు

- జేఏసీ మండల కన్వీనర్ బొమ్మగోని అంజయ్య గౌడ్

నవతెలంగాణ-చేర్యాల:



చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా సాధించేంతవరకు ఉద్యమాన్ని ఆపేదిలేదని జేఏసీ చేర్యాల మండల కన్వీనర్ బొమ్మగోని అంజయ్య గౌడ్ అన్నారు. చేర్యాల మండల పరిధిలోని చిట్యాల, తాడూరు గ్రామాలలో శుక్రవారం జరిగిన సమావేశాలలో అంజయ్య గౌడ్ హాజరై మాట్లాడుతూ చేర్యాల ప్రాంత అస్తిత్వం కోసం ప్రజలు రెవెన్యూ డివిజన్ సాధనే లక్ష్యంగా విద్యార్థులు, యువకులు, మేధావులు, వ్యాపార, కార్మిక, కర్షకులు ఉద్యమంలో పాల్గొని ముందుకు సాగాలని కోరారు. అనంతరం గ్రామ కమిటీలను నియమించారు. చిట్యాల గ్రామ కన్వీనర్‌గా జానకి స్వామి కో కన్వీనర్లుగా సూర్ణ తిరుపతి, పంజాల అంజనేయులు, తిరుమల బాపు రాజు, కొల్ల అబినాష్ రెడ్డి, కార్యదర్శి మల్కని మల్లయ్య సహాయ కార్యదర్శిగా మ్యాక సహదేవ్, జడల బాలనర్సయ్య, జాంబియ రాజు మొత్తం 20 మందిని నియమించారు. తాడూరు గ్రామ కన్వీనర్ గా మ్యాకల యాదగిరి, కో కన్వీనర్‌గా నర్ర రాంరెడ్డి, గిర్ని నర్సింహులు, కార్యదర్శిగా నూకల బిక్షపతి, సహాయ కార్యదర్శులుగా నర్ర మహేందర్ రెడ్డి, నర్ర ఉపేందర్ రెడ్డి, 15 మందితో కమిటీ నియామకం అయినట్లు అంజయ్య ప్రకటించారు.

15వ వార్డులో నడుస్తూ చెత్త సేకరణ

నవతెలంగాణ-సిద్దిపేట



స్వచ్ఛ సిద్దిపేటలో భాగంగా ప్రతిరోజు వార్డులో నడుస్తూ చెత్త వేరటం వలన పట్టణం పరిశుభ్రంగా ఉంటుందని కమిషనర్ సంపత్ కుమార్, మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, వార్డు కౌన్సిలర్ పాతురి సులోచన శ్రీనివాస్ రెడ్డిలు తెలిపారు. మంత్రి హరీశ్ రావు ఆదేశాలతో శుక్రవారం 15 వ వార్డులో ఉదయాన్నే వాకింగ్ చేస్తూ అక్కడక్కడ గల పేపర్‌లు, కవర్‌లను, చెత్తను తొలగించారు. హరిత శుక్రవారంలో భాగంగా మొక్కలకు నీరును పట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ వార్డుల కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దుంపలపల్లిలో కాంగ్రెస్ ఆత్మగౌరవ యాత్ర

నవతెలంగాణ-దుబ్బాక



కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి చేపట్టిన "దుబ్బాక ఆత్మగౌరవ యాత్ర" శుక్రవారానికి 91 రోజులవుతుంది. ఇందులో భాగంగా దుబ్బాక పురపాలిక పరిధిలోని దంపలపల్లి 4, 5 వ వార్డుల్లో చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోను వివరించారు. సాయంత్రం ఏర్పాటు చేసిన ధూంధాం సభలో ఆయన మాట్లాడారు. చెరుకు ముత్యంరెడ్డి హయాంలోనే దుబ్బాక అభివృద్ధి జరిగిందని, ఆయన ఆశయ సాధనకు తాను కృషి చేస్తానన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. జిల్లా ఉపాధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్, దుబ్బాక మండలాధ్యక్షుడు కొంగరి రవి, సీనియర్ నాయకులు శ్రీరాం నరేందర్, భాస మధు, ఇస్తారిగల్ల మల్లేష్, పలువురు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వెంకట్రావుపేట యువకుడి మృతి

నవతెలంగాణ-తొగుట



బతుకుదెరువు కోసం పట్నం వెళ్లి కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న ఓ యువకుడు కారు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. శుక్రవారం మండలంలోని వెంకట్రావు పేట గ్రామానికి చెంది న కామోల్ల (కుర్మ) రాజవ్వ - పోచయ్యల కుమారుడు బాలరాజు (32) మృతి చెందాడు. గ్రామస్థు లు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం గురువారం హైదరాబాద్‌లోని ఫిర్జాది గూడ వద్ద రాత్రి 9 గంటలకు పిల్లలకు నోట్ బుక్స్ తెస్తానని బైక్ మీద బయటకు వెళ్లిన బాలరాజు వాహనాన్ని స్విఫ్ట్ కారులో వెళుతున్న గుర్తు తెలియని వ్యక్తి వేగంగా ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు.అదే సమయంలో అక్కడే ఉన్న కొందరు వెంటనే స్థాని క ఆర్వీఎం ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. చికిత్స పొందుతూ రాత్రి 12 గంటల సమ యంలో మృతి చెందాడు.గరీబు జీవితం నుండి ఈమధ్యనే హైదరాబాద్ లో పనులు చేస్తూ జీవ నం కొనసాగిస్తున్న సమయంలో కారు ప్రమాదంలో బాల్ రాజు మృతి చెందడం బాధాకరమని గ్రామ స్థులు ఆవేదన వ్యక్తం చేశారు.బతుకుదెరువు కోసం పట్నం వెళ్లి కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న యువకునికి ఇలాంటి పరిస్థితి రావడం దురదృష్టకరమన్నా రు.బాలరాజు మరణంతో భార్య లక్ష్మీ,ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు, వృద్ధ తల్లిదండ్రులు రాజవ్వ -పోచయ్యల జీవితం అగమ్యగోచరంగా మారిందని గ్రామస్థులు అంటూన్నారు. ఎలాంటి ఆధారం లేని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవా లని కోరుతున్నారు.

మున్సిపల్ పరిధిలో శాంతియాత్రలు

నవతెలంగాణ- గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 20 వార్డుల్లో స్థానిక కౌన్సిల్ సభ్యులు శాంతియాత్రలు నిర్వహిస్తున్నారు. గజ్వేల్ పట్టణంలో రెండు వర్గాల మధ్య జరిగిన సున్నితమైన సంఘటన శాంతిపరిచేందుకు అన్ని వార్డుల్లో రెండు వర్గాల చెందిన వ్యక్తులతో కలిసి మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు శాంతి యాత్రలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు కౌన్సిలర్ అత్తిలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కులమతాలకు అతీతంగా అందరం కలిసి ఉండాలని భావిస్తూ శాంతి యాత్ర చేపట్టారు. వార్డులో ప్రజలు అన్నదమ్ముల కలిసి ఉండాలని కౌన్సిలర్ ఇంటింటికి తిరుగుతూ వివరించారు. ప్రజలు ఐకమత్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన చెప్పారు.

నూతన కాలనీ బోర్డుల ప్రారంభం

నవతెలంగాణ-జగదేవపూర్



జగదేవపూర్ మండల కేంద్రంలో ఎస్సి కాలనీ పేరుని మచ్చ గణేష్, మచ్చ దినేష్ సహకరంతో జై భీమ్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో, కాలనీ పెద్దల సమక్షంలో జై భీమ్ నగర్‌గా మార్చిన బోర్డులు శుక్రవారం మండల ఎంపిపి బాలేశం ప్రారంభించారు. ఒక కులం పేరుతో గల్లీకి పేరు పెట్టడం సరైనది కాదని అందులో భాగంగానే నూతన బోర్డ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్, కో ఆప్షన్ ఎక్బల్, ఉప సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు బింగి మల్లేష్, వర్డ్ సభ్యులు బుద్ధ సత్యం, మచ్చ గణేష్, మిట్టపల్లి వేంకటేశం, నాయకులు కొంపెల్లి శ్రీనివాస్, వెంకటేశం, కాలనీ పెద్దలు, గడ్డం కనకయ్య మచ్చ చంద్రయ్య, మచ్చ నర్సయ్య, గడ్డం నర్సింలు, గడ్డం అర్జున్, కొరమైన రాంచంద్రం, యూవ నాయకులు మచ్చ మహేష్, మచ్చ దినేష్, తుర్కపల్లి అరుణ్, గడ్డం నవీన్,గడ్డం గిరి, మచ్చ అరవింద్, కొరమైన విష్ణు తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-దుబ్బాక రూరల్



అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని బొప్పాపూర్ గ్రామంలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల శుక్రవారం గ్రామ సర్పంచ్ బండమీది బాలమణి గౌడ సంఘం సభ్యులతో కలిసి గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ పనులకు శంకుస్థాపన చేశారు. కమిటీ హాల్ నిర్మాణానికి మెదక్ ఎంపీ సహకరించడం పట్ల గౌడ సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజేందర్ గౌడ్, గౌడ సంఘం సభ్యులు దుబ్బారాజా గౌడ్,రాగుల సంతోష్ గౌడ్, చిన్న నారా గౌడ్, యాద గౌడ్, బాల్ లింగా గౌడ్ ఉన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి













నవతెలంగాణ-నంగునూరు

గ్రామపంచాయతీలో పని చేస్తున్న ఉద్యోగ, కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని, వారికి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె రెండవ రోజుకు చేరుకుంది. నంగునూరు మండలంలో గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సీఐటీయూ పక్షాన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా గతం 9 సంవత్సరాలుగా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా తమ న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలని సమ్మెబాట పట్టారన్నారు. ఉత్తమ అవార్డులను సాధించి పెడుతుంటే వారి శ్రమను గుర్తించకుండా వదిలేసిందని ఆరోపించారు. పని భద్రత కల్పించకుండా నిర్లక్ష్యం చేస్తూ వచ్చిందని ఇప్పటికైనా వారి న్యాయమైన డిమాండ్లు పరిశీలించి పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొండం సంజు, గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు దేవులపల్లి రాజమౌళి, దేవులపల్లి మల్లయ్య, ఇప్పల శేఖర్,చిట్యాల కనకయ్య, పిల్లి రవి, మిద్రం బాలయ్య, దేవులపల్లి బాల్ నర్సవ్వ, కనుకవ్వ, మల్లవ్వ, యాదవ్వ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని జేఏసీ జిల్లా చైర్మన్ తునికి మహేష్ అన్నారు. శుక్రవారం నారాయణరావుపేట మండల పరిధిలోని ఎంపీడీవో కార్యాలయం ముందు రెండవ రోజు నిరవధిక సమ్మె కార్యక్రమంలో జేఏసీ జిల్లా చైర్మన్ తునికి మహేష్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు జీఓ నెం. 60 ప్రకారం వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలన్నారు. గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జె.ఎ.సి. ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెకు ప్రజలు, ఇతర తరగతుల కార్మికవర్గం, ఉద్యోగులు సంఘీభావం తెలియజేసి అండగా నిలవాలని, సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. జేఏసీ జిల్లా కో కన్వీనర్ తునికి శ్రీకాంత్, నాయకులు రాజలింగం, సంతోష్, స్వామి, ధర్మేందర్ కార్మికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సీపీఐ(ఎం)మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ అవరణం వద్ద గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శిబిరాన్ని సీపీఐ(ఎం)నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం పరిపాలన సాగిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలతో పాటు వారికి నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి గ్రామ పంచాయతీ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి జి. భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం దుబ్బాక మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు చేస్తున్న సమ్మెకు వారు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఏళ్ల తరబడి పని చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ దుబ్బాక టౌన్ కన్వీనర్ కొంపల్లి భాస్కర్, ఎండీ సాదీక్, గ్రామ పంచాయతీ కార్మికులు ప్రశాంత్, శ్రీను,రవి, శ్రీకాంత్, దుర్గవ్వ, ఎల్లవ్వ, బాబాయి, లచ్చవ్వ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించి రాష్ట్ర ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కొండపాక యంపిడివో కార్యాలయం ముందు సమ్మె నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల శిబిరానికి వచ్చి మద్దతు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు కేసీఆర్ పాలనలో వెట్టి చాకిరికి గురవుతున్నారన్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల కనుగుణంగా ప్రతి గ్రామపంచాయతీ కార్మికునికి వేతనం నెలకు రూ. 19 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు శ్రామిక మహిళ మండల నాయకురాలు అమ్ముల బాల్ లక్ష్మి పూర్తి మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బర్మ కొమురయ్య, మర్యుక్ పోశయ్య, అరుట్ల నర్సింలు, జాలిగామ ప్రభాకర్, ర్యాగల లక్ష్మణ్, శ్రీధర్, విజయ్,శంకర్ బాబు, చిలుముల భాగ్యలక్ష్మి, భోగి సాయి కుమార్, కర్ణాకర్, రవి కళవ్వ, కళ, నర్సింలు, రాజవ్వ, లచ్చవ్వ, లక్ష్మి, నాగవ్వ నరహరి, గోపాల్, చారి, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని చేపట్టిన సమ్మె శుక్రవారం రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ప్రభుత్వం భరోసా కల్పిస్తూ కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు వస్త్రాల ప్రమోద్, దుర్గయ్య, సంపత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పంటల సాగుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- ప్రారంభమైన వ్యవసాయ పనులు..
- వరి, పత్తి, మొక్కజొన్న సాగుపై రైతుల దృష్టి
- రైతన్నలకు సూచనలు చేస్తున్న అధికారులు

నవతెలంగాణ-అక్కన్నపేట

ఈ ఏడాది వానాకాలం కాస్త లేటుగానే ప్రారంభమైందని చెప్పవచ్చు. తొలకరి వర్షాలు పలకరించడంతో రైతన్నలంతా పొలం పనులు ప్రారంభించారు. ఈ తరుణంలోనే ఎరువులు విత్తనాల షాపులు రైతన్నలతో కిటకిటలాడుతున్నాయి. ఇక అక్కన్నపేట మండల వ్యాప్తంగా వరి, మొక్కజొన్న, పత్తి విత్తనాలు విత్తుతున్నారు. ఈ తరుణంలో ఏ పంట వేస్తే బాగుంటుంది, రైతులు పండించే ప్రధాన పంటలైన వరి, పత్తి, మొక్కజొన్న, కంది పంటలలో రైతులు అధిక దిగుబడి సాధించాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వ్యవసాయ అధికారులు తెలియజేస్తున్నారు. ఆ వివరాలు ఏంటో చూద్దాం..

పచ్చిరొట్ట విత్తనాలు :

ప్రతి ఏడాది వానకాలం సీజన్ ప్రారంభంలోనే సబ్సిడీతో పచ్చిరొట్ట విత్తనాలైన (జీలుగా, జనుము) రైతులు పొలాల్లో చల్లుకొని అవి పూత దశకు వచ్చిన తర్వాత కలియ దున్నాలి దీని ద్వారా భూసారం పెరిగి, చౌడు కూడా తగ్గుతుంది.

వరి :

ప్రస్తుతం వరి నాట్లు వేసే రైతులు స్వల్పకాలిక రకాలైన 120-125 కాల వ్యవధిగల రకాలను ఎంచుకోవాలి. నారుమడిని సిద్ధం చేసుకునేటప్పుడు విత్తనాలను మండి కట్టి రెండు నుంచి మూడు రోజుల అలా ఉంచిన తర్వాత 20 రోజుల ముందే దున్ని పెట్టుకున్న నారుమడిలో చల్లుకోవాలి. ఇందులో ముఖ్యంగా ఎకరా వరి సాగుకు 2 గుంటల నారుమడి సరిపోతుంది. ఈ 2 గుంటల నారుమడికిగాను 2 కేజీల నత్రజని,1 కేజీ బాస్వరం 1కేజీ ఫొటాష్ వంటి ఎరువులు వేసుకోవాలి. నారుమడి పీకడానికి వారం రోజుల ముందు 800 గ్రాముల కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు ఇసుకలో కలిపి చల్లి, పల్చగా నీళ్లు పెట్టాలి. దీని ద్వారా ఉల్లికోడు కాండము తొలచు పురుగు నివారించవచ్చు.



పత్తి సాగు:

ఇక పత్తి విత్తనాలను 50 నుంచి 70 సెంటీమీటర్ల వర్షపాతం తర్వాత విత్తుకోవడం మంచిది. పత్తి మంచి దిగుబడి రావాలి అంటే రైతులు సరైన ఎరువులు, యాజమాన్యం సస్యరక్షణ జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే పత్తిలో అంతర పంటగ కందిని కూడా వేసుకోవచ్చు. ఇక పత్తి విత్తిన మూడు రోజుల తర్వాత పెండిమిథాలిన్ అనే మందును 1 ఎకరానికి 1000ఎం.ఎల్, విత్తిన 20-30 రోజులకు క్విజ్లాలో పాస్ ఇథైల్ 400 ఎమ్.ఎల్ ఒక ఎకరానికి కలుపుకొని పిచికారి చేయడం వల్ల కలుపు మొక్కలను నియంత్రించవచ్చు. ఈ ఎరువుల యాజమాన్యంలో భాగంగా 100-125 కేజీల యూరియా, 150 కేజీల, ఎస్ ఎస్ పి, 50 కేజీల ఫొటాష్ ఎరువులను వేసుకోవాలి.

మొక్కజొన్న:

మొక్కజొన్న పంటలు అధిక దిగుబడులు సాధించాలంటే పోషకలోప నివారణకు తగిన చర్యలు తీసుకోవాలి. మొక్కజొన్నలో ప్రధానంగా వచ్చే సమస్య కత్తెర పురుగు.దీని నివారణకు మొదటి దశ నుండి సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. ఈ పురుగు ఉధృతి ఎక్కువైతే తయోమితాక్సిమ్ అలాగే లామ్డా సహలోత్రిన్ అనే మందులను 0.4ఎం.ఎల్ లీటర్ నీటిలో కలుపుకొని పిచికారి చేయాలి.

ఆయిల్ ఫామ్ పంట రాయితీ:

రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పాము పంటకు రాయితీ అందిస్తుంది. దీన్ని రైతులంతా ఉపయోగించుకొని ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయాలి. ఈ పంట నాలుగేళ్లలో దిగుబడి వస్తుంది. కాబట్టి మార్కెట్లో డిమాండ్ ఉన్న ఈ పంటను రైతులు వేయాలి.



ఏఈఓ సింధుజ (రామవరం క్లస్టర్)

పశువుల ఎరువులు వాడాలి:

వరి నాటు వేసే ముందు డీఏపీతోపాటుగా పశువుల ఎరువును ఎక్కువగా వేసి కలియదున్నుకోవాలి. దీనివల్ల పంట ఏపుగా పెరిగి దిగుబడి ఎక్కువగా వస్తుంది.

ఏఈఓ రంజిత్ (మల్లంపల్లి)

పచ్చిరొట్టతో భూసారం పెంపు:

పంట వేయడానికి ముందు పచ్చిరొట్ట జీలుగా సబ్సిడీ విత్తనాలను పొలంలో చల్లుకోవాలి. ఈ మొక్కలు పూత దశలో ఉన్నప్పుడు పొలమంతా దున్నుకోవడం వల్ల భూసారం పెరుగుతుంది.

సబిహ ఏఈఓ (అక్కన్నపేట)

రైతు బీమా చేసుకోవాలి:


తప్పనిసరిగా కొత్తగా పట్టా పాస్ బుక్కులు వచ్చిన రైతులంతా రైతు బీమా చేసుకోవాలి. జూలై 10న బీమా ప్రారంభమై ఆగస్టు 5 వరకు ముగుస్తుంది. బీమా కొరకు పట్టా పాస్ బుక్,ఆధార్ కార్డు, అప్లికేషన్ ఫామ్ జిరాక్స్ లు అందించాలి.

ఏఈఓ శ్రీలత (జనగామ)

రాహుల్‌ను చూస్తే మోడీకి భయం

నవతెలంగాణ-అక్కన్నపేట

రాహుల్ గాంధీకి సంబంధించి గుజరాత్ హైకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ అక్కన్నపేట కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య మాట్లాడుతూ పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ సంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ న్యాయ వ్యవస్థపై పెత్తనం చేస్తూ రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా తీర్పులు వచ్చేలా ప్రభావితం చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం న్యాయ వ్యవస్థలో జోక్యం చేసుకుంటూ ప్రతిపక్ష నేతలకు వ్యతిరేకంగా తీర్పులు వచ్చేలా ప్రభావితం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పాంద్రాల దాము, సింగిల్ విండో వైస్ చైర్మన్ భూపతి ముకుందా రెడ్డి , అక్కన్నపేట టౌన్ అధ్యక్షులు చింతల మల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు దేవునూరి రాజు, బిసి సెల్ మండల అధ్యక్షుడు చింతల బాలరాజు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కరెంటొత్ రవి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నకీర్తి మునిరాజ్, మాజీ సర్పంచ్



కాశబోయిన ఎల్లయ్య, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి, పత్తిపాక త్రిమూర్తి, ఉపాధ్యక్షులు భాషవేణి రాజు, కాంగ్రెస్ నాయకులు పిరెళ్ల రవీందర్, లాలు నాయక్ ఎండి అక్బర్, జాగిరి శ్రీనివాస్, లింగారెడ్డి, మిట్టపల్లి వెంకటయ్య, ఎలసాని వెంకటయ్య, తంగళ్ళపల్లి పరశురాములు, గౌరవెల్లి యూత్ అధ్యక్షుడు నందరపు సంపత్, ఇట్టబోయిన పోశయ్య, కాశబోయిన సమయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగ్గారెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-సిద్దిపేట

సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ, దర్గా, ఆలయాల్లో ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఆయన మరిన్ని పదవులు చేపట్టి కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు మరింత అండగా ఉండాలని కోరారు. ప్రతి ఏడాది ఆయన జన్మదినం సందర్భంగా సేవ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. జగ్గారెడ్డి, ఆయన కుమార్తె ఇద్దరికీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం, మహిళా జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మీ, నంగునూరు మండల అధ్యక్షులు తప్పేట శంకర్, సిద్దిపేట యువజన పట్టణ అధ్యక్షులు ఖయాజుద్దీన్, నవాజ్ ,రజిని, పాల్గొన్నారు.



నవతెలంగాణ-నంగునూరు

సంగారెడ్డి ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ అధ్యక్షుడు జగ్గారెడ్డి పుట్టిన రోజు వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నంగునూరు మండల కేంద్రంలో నిర్వహించారు. కేకును కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి హాజరై మాట్లాడారు. ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండా లని కోరారు. జగ్గారెడ్డి ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో నిర్వహించుకోవాలని రాజకీయంగా అత్యుతమ స్థానానికి ఎదగాలని దేవుణ్ణి ప్రార్థించారు. ఈ కార్యక్రమములో కాంగ్రె స్ నాయకులు చెలికాని యాదగిరి యాదవ్, అనరాజు నాగరాజ,రాగుల కృష్ణ ,జంగిటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సఫాయి కార్మికుల వంటా వార్పు





నవ తెలంగాణ-దౌల్తాబాద్

మండల కేంద్రమైన మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం సఫాయి కార్మికుల సమ్మె రెండవ రోజు కొనసాగించి వంట వార్పును నిర్వహించారు. అనంతరం సఫయి కార్మికుల మండల అధ్యక్షుడు రాజలింగు నాగరాజు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర వ్యాపితంగా పారిశుద్ధ్య కార్మికులు, స్వీపర్లు, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రిషియన్లు, డ్రైవర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్స్ తదితర కేటగిరిలలో నర్సరీలు, వైకుంఠదామం, పార్కులు, అఫీస్ నిర్వహణలో విధులు నిర్వహిస్తున్నారన్నారు. వారందరూ గత 20-30 సంవత్సరాలుగా పనులు చేస్తున్నప్పటికీ పంచాయతీ సిబ్బంది పర్మినెంట్, పనికి గుర్తింపు, పని భద్రత, కనీస వేతనాలు, పి.ఎఫ్. ఇ.ఎస్.ఐ. ప్రమాద బీమా లాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని విమర్శించారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని,పి.ఆర్.సిలో నిర్ణయించిన బేసిక్ ప్రకారం పంచాయతీ సిబ్బందికి రూ. 19,000 లు చెల్లించాలన్నారు. ఆ లోపు జీ.వో. నెం.60లో పేర్కొన్న వేతనాలను కేటాగిరీల వారీగా పంచాయితీ సిబ్బందికి నెలకు రూ. 15,600 లు కారోబార్, బిల్ కలెక్టర్లకు, ఇతర స్కిల్డ్ సిబ్బందికి రూ. 19,500 లు చెల్లించాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు, అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శులుగా ప్రమేషన్ ఇవ్వాలన్నారు. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతిలోనే వివిధ కేటగిరీలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ,కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (జెఎసి) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు ఈ సమ్మె కొనసాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాగరి కిషన్, బ్యాగారి లచ్చయ్య, అలువాల రమా, దుర్గి పోచమ్మ, రవి, బోటుక రాములు మాందాపూర్ నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

ప్రభుత్వం ఆదుకోవాలని వినతి

నవతెలంగాణ-దుబ్బాక రూరల్



గుండెపోటుతో వ్యక్తి మృతి చెందిన ఘటన అక్బర్ పేట్ భూంపల్లి మండల పరిధిలోని పోతరెడ్డి పేట గ్రామంలో గురువారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కర్రోల్ల యాదగిరి (45) -శ్యామల దంపతులు గ్రామంలో చాకలి వృత్తి, బట్టలు ఉతికి ,ఇస్త్రీ చేస్తూ వచ్చిన ఆదాయంతో జీవనం సాగిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులు సందీప్ సాయిచరణ్ కాగా రోజువారి పనులు చేస్తుండగా యాదగిరికి అకస్మాత్తుగా ఛాతిలో నొప్పి వచ్చింది. ఈ విషయాన్ని కుటుంబ తెలపడంతో సిద్దిపేట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. శుక్రవారం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించగా యాదగిరి మృతితో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడి భార్య, పిల్లలు శోకసంద్రంలో మునిగిపోయారు. ప్రభుత్వం యాదగిరి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బాధిత కుటుంబానికి సీఎస్ఆర్ పరామర్శ

అక్బర్ పేట్ భూంపల్లి మండల పరిధిలోనీ పోత రెడ్డి పేట గ్రామానికి చెందిన కర్రోళ్ల యాదగిరి గుండె పోటుతో అకస్మాత్తుగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకుని శుక్రవారం దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ చెరకు శ్రీనివాస్ రెడ్డి బాధిత కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. అనంతరం ఆర్థిక సహాయం అందజేశారు. యాదగిరి మృతి పట్ల సానుభూతి వ్యక్తం చేశారు. పరామర్శలో ఆయన వెంట కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

బీఆర్ఎస్ యువజన అధ్యక్షులు నర్రా రాజేందర్

నవ తెలంగాణ-దౌల్తాబాద్



మండల పరిధిలోని దొమ్మాట గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం దేవిగారి చంద్రయ్య అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న దౌల్తాబాద్ మండల బిఆర్ఎస్ యువజన అధ్యక్షులు నర్రా రాజేందర్ ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేసి ఆ కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ ఎండి హైమద్, యాదగిరి, పరుశరాములు, రాజు, రమేష్, విజయ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మర్కుక్



మండలంలోని చేబర్తి గ్రామానికి చెందిన వడ్ల రవి చారి (38) ఇటీవల మృతి చెందాడు. శుక్రవారం వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బబ్బూరి రాందాస్ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.4వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రబాగు అశోక్, ఉపసర్పంచ్ గుర్రాల స్వామి, రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ జాలని బాలనర్సయ్య, అత్మ కమిటీ డైరెక్టర్ బబ్బూరి రాములు గౌడ్,తదితరులున్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మర్కుక్



మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన ఉప్పరి సాయిలు(42) అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందాడు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.4వేల ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాటు నాయకులు ఉప్పరి యాదగిరి, చెక్కల రమేష్, చిన్న బోయిని శ్రీను, మహేష్, తదితరులున్నారు.

ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం





నవతెలంగాణ-చేర్యాల

ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవంతోపాటు మంద కృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం చేర్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ లో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ చేర్యాల డివిజన్ ఇన్చార్జ్ సనవాల ప్రసాద్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెస్పీ ఉమ్మడి మెదక్ జిల్లా నాయకులు మల్లిగారి యాదగిరి మాట్లాడుతూ 20 మందితో ఎమ్మార్పీఎస్ స్థాపించి 29 సంవత్సరాలలో ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ ఉద్యమంతోబాటు సామాజిక న్యాయపోరాటం చేసి ఆరోగ్యశ్రీ, వితంతువులకు, వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్ పెంపు, ఎస్సీలకు రిజర్వేషన్లలో ప్రమోషన్, రేషన్ బియ్యం కోట పెంపు తదితర సంక్షేమ పథకాలు పలు పోరాటాల ద్వారా సాధించిన ఘనత ఎమ్మార్పీఎస్‌కు దక్కుతుందని అన్నారు. భవిష్యత్తులో ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు ఉద్యమాన్ని ఉధృత చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా నాయకులు పెర్క పర్షరాములు, ఎంఈఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మరాఠీ సంతోష్, మండల నాయకులు దర్శనం వెంకటయ్య, బండ ఐలయ్య, కర్రోల్ల విజయ్, పెర్క రాజయ్య, మల్లిగారి భూమయ్య రమేష్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్‌పీఎస్ జెండావిష్కరణ

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని అంగడి బజారు వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు భూమిగారి శ్రీరామ్ అధ్యక్షతన పట్టణ అధ్యక్షులు పోతుగంటి కిషోర్, ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్టీఎస్ జిల్లా అధ్యక్షులు భూమిగారి రాజేందర్ మాదిగ మాట్లాడుతూ దళితులపై అగ్రవర్ణాలు చేసే దాడిని ఖండించేందుకు ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించిందన్నారు. ఏ కులానికి అన్యాయం జరిగినా ఎమ్మార్పీఎస్ ముందుండి న్యాయం జరిగే వరకూ పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగళ్ళ నాగరాజు, పాకాల అనిల్, పోతుగంటి కర్ణాకర్, భూమిగారి దామోదర్, సుంచు యాదయ్య, భూమిగారి విజయ్, విష్ణు, నర్సింగరావు, తిరుపతి, ఆనంద్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో 29వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధికార ప్రతినిధి దేవులపల్లి రాజేందర్ మాదిగ మాట్లాడుతూ దండోరా ఉద్యమం 1994 జులై ఏడున ప్రారంభమై మాదిగ జాతిని మేల్కొల్పిందన్నారు. ఎమ్మార్పీఎస్ ఏబీసీడీ లక్ష్యంగా ముందుకు సాగుతూ చిన్నచిన్న కులాలకు కూడా ఏకం చేస్తూ ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. పెన్షన్, ఆరోగ్యశ్రీ లాంటి కార్యక్రమాలకు ఎమ్మార్పీఎస్ ముందుండి పోరాటం చేసిన చరిత్ర ఉందన్నారు. మాదిగ దండోరా ఉద్యమం అన్ని కులాలకు ఒక దిక్సూచిగా నిలిచిందన్నారు. మాదిగ ఉపకులాల ఐక్యత, జాతి ప్రయోజనాల కోసం ఇంకా ఎన్ని ఉద్యమాలకైనా సిద్ధంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే రోజుల్లో మాదిగలంతా ఏకమై ఏబీసీడీ వర్గీకరణ సాధన కోసం ముందుకు సాగాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మాదిగలంతా మేల్కొని వర్గీకరణ సాధనకు ప్రయాణం కొనసాగించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చేర్యాల రాజు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాల నరసింహులు, వడ్లూరి రాజనర్సు, పుల్లూరు గణేష్, లింగంపల్లి నరేష్, దేవులపల్లి కృష్ణ, కందికట్ల కిషన్, గండిపల్లి సంతు, కందికట్ల సామేల్ నాగిళ్ల రవీందర్, కనకయ్య, దేవులపల్లి నితిన్ పాల్గొన్నారు.

నవ తెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సుందరగిరి భాస్కర్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఉప కులాల జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ ఆచరణలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న తీరును ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొలెపాక కనక స్వామి మాదిగ మండల నాయకులు గుండె చందర్ మాదిగ ఎంఈఎఫ్ నాయకులు మాదాసు ప్రభాకర్ మాదిగ నాయకులు సుందరగిరి మల్లేశం మాదిగ పోతరాజు వీరయ్య మాదిగ బిచ్చాల నరసింహులు మాదిగ పోతరాజు రాజయ్య మాదిగ మాదాసు శాంతి రావు మాదిగ ముంగి బాలరాజు మాదిగ లింగాల యాదగిరి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-గజ్వేల్

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ముందుగా గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఏమ్మార్పీఎస్ జెండాను గజ్వేల్ మండల ఇంచార్జ్ ఉబ్బని ఆంజనేయులు మాదిగ ఆవిష్కరణ చేశారు. కార్యక్రమానికి హాజరైన మైస రాములు మాదిగ జిల్లా కో ఇంచార్జ్ ఎం.ఎస్.పి ముంద్రాతి కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కో ఇంచార్జ్ చేబర్తి యాదగిరి మాదిగ ఎం.ఈ.ఎఫ్.రాష్ట్ర కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ గత 29 ఏళ్లుగా అనేక సామాజిక మానవతా ఉద్యమాలతో తెలుగు నేలను పునీతం చేసిన చరిత్ర ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి ఉందని ఎమ్మార్పీఎస్ అన్నారు. పాలకుల కుట్రలను చేదిస్తు, ఉద్యమ ద్రోహుల వెన్నుపోట్లను భరిస్తూ, స్వార్ధపరుల కల్పించే అడ్డంకులను ఎదుర్కొంటూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం 29 ఏండ్లుగా సజీవంగా నిలబడిందంటే మంద కృష్ణ మాదిగ సమర్ధవంతమైన నాయకత్వమే కారణమని అన్నారు. 75 యేండ్ల స్వతంత్ర్య భారతదేశంలో సుదీర్ఘంగా నడుస్తున్న అతి పెద్ద ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ మాత్రమేనన్నారు. ఇన్ని ఏండ్ల పోరాటంలో మాదిగ జాతికి ఆత్మగౌరవం, అస్థిత్వం, గుర్తింపుతో పాటు మొదటి దశలో ఎస్సీ వర్గీకరణ సాధించడం ద్వారా 25 వేల ఉద్యోగాలను ఎమ్మార్పీఎస్ అందించిందని అన్నారు. అలాగే మానవతా దృక్పథంతో గుండె జబ్బుల









చిన్నారుల కోసం, వికలాంగులు వృద్ధులు వితంతువుల కోసం, తెలంగాణ అమరవీరుల కోసం, హత్యలకు అత్యాచారాలకు గురైన మహిళల కోసం ఇలా ఎన్నో పోరాటాలు చేసి వారి సమస్యలు పరిష్కరించడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం అనాథ పిల్లల సంక్షేమం కోసం పోరాటం చేస్తుందన్నారు. మాదిగల కోసమే పోరాటం ప్రారంభించినా అన్ని వర్గాల సంక్షేమం కోసం పోరాటం చేస్తుందని అన్నారు. సమాజంలో నెలకొని ఉన్న సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతలను రూపుమాపి సాంఘిక సమానత్వం సాధించడమే ఉద్యమ గమ్యమని, సమాజహితం కోసం పునరంకితం అవుతామని అన్నారు. 29 ఏళ్లుగా ఉద్యమాన్ని గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటున్న మాదిగ ప్రజలకు, ఉద్యమానికి అండదండలు అందించిన అన్ని వర్గాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతగాళ్ల లింగం ఎమ్మెస్పి జిల్లా నాయకులు బెల్లి శ్యామల రాష్ట్ర మహిళా నాయకురాలు మోచి వేణు మాదిగ ఉపకులాల రాష్ట్ర నాయకులు నాగభూషణం ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకులు సల్ల శ్రీనివాస్ ఎంఈఎఫ్ గజ్వేల్ మండల అధ్యక్షులు గద్దల సుధాకర్ ఎం ఎస్ పి నాయకులు మోచి రవి మోచి సురేందర్ పల్లెపాటి రాజు, ములుగు స్వామి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్

ఎంఆర్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం, మంద కృష్ణ మాదిగ 59వ జన్మదినాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో మర్కుక్ మండల ఎంఆర్పీఎస్ కన్వీనర్ బోమ్మని మహేశ్ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎంఆర్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను జెండా ఎగరవేసి అరటిపండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఎంఆర్పీఎస్ మండల నాయకులు చాట్లపల్లి శ్రీరాములు మాదిగ, బొమ్మని బాలకృష్ణ మాదిగ, ఎలకంటి రాజశేఖర్ మాదిగ, బానుకుమార్ మాదిగ, కుమార్ మాదిగ, ప్రదీప్ మాదిగ, హరీష్ మాదిగ, చంద్రంమాదిగ, బాబు మాదిగ, దీపక్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్‌కు దరఖాస్తు చేసుకోవాలి

- జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు వసంత

నవతెలంగాణ-టేక్మాల్

మండల పరిధిలోని వివిధ గ్రామాలలో బడి మానివేసిన వారికి ఓపెన్ టెన్త్ ఒక మంచి అవకాశమని జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు వసంత తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి పదవ తరగతి ఇంటర్ మీడియట్ ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ నెల 10వ తేదీ నుంచి ఆగస్టు 10వ తేది వరకు ప్రవేశాలు జరుగుతాయన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ మీడియంలో అడ్మిషన్లు జరుగుతున్నాయి. పూర్తి వివరాలకు 94901 06409 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని ఆమె తెలిపారు.

గోరింటాకు సంబరాలు



నవ తెలంగాణ-సిద్దిపేట

వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక వైశ్య భవనంలో ఆషాడ మాసం సందర్భంగా గోరింటాకు సంబరాలు, వాసవి పారాయణం, గో సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జోన్ చైర్మన్ సోమ వనజ, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు తొడుపునూరి కృష్ణవేణి, కార్యదర్శి కొమురవెల్లి కల్పన, కోశాధికారి తిమిశెట్టి విజయలక్ష్మి, చింత సరోజ, బూరుగు సంతోషి, చకిలం వినోద, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

కుకునూరు పల్లిలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-కొండపాక

కుకునూరుపల్లి లో గ్రామ సర్పంచ్ పొల్కంపల్లి జయంతి నరేందర్ ఆధ్వర్యంలో హైటెక్ సిటీకి చెందిన మెడికవర్ ఆస్పత్రి వారి సహకారంతో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు..ఈ సందర్భంగా గ్రామంలోని సుమారు 350 మందికి ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఆసుపత్రి డాక్టర్లు ఆదిత్య, సుచరిత, నిఖిల్ పరీక్షలు చేశారు. ఆసుపత్రి సూపర్ వైజర్ లు అనిల్ కుమార్, సంతోష్, శ్రీపాల్ పిఎస్ఆర్ సంస్థ చైర్మన్ నరేందర్, బి ఆర్ ఎస్ నాయకులు సంపత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ జయంతి నరేందర్ డాక్టర్లను సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.

కోరిన వరాలు ఇచ్చే చల్లని తల్లి ఎల్లమ్మ

నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

నవ తెలంగాణ-హుస్నాబాద్ రూరల్



భక్తుల కొంగు బంగారం, కోరిన వరాలు ఇచ్చే చల్లని తల్లి హుస్నాబాద్ ఎల్లమ్మ తల్లి అని హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ ఎల్లమ్మ ఆలయ నూతన పాలక మండలి సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలందరూ అష్ట ఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, పాడిపంటలతో సమృద్ధిగా ఉండాలని ఎల్లమ్మ తల్లిని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం హుస్నాబాద్ పట్టణంలో ఎల్లమ్మ చెరువును సందర్శించి కట్ట సుందరికరణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, ఎంపీపీలు లకవత్ మానస సుభాష్, మాలోతు లక్ష్మి, బిల్లు నాయక్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

అడ్వాన్స్ సప్లమెంటరీ ఫలితాలలో సిద్దిపేట ప్రథమం

నవతెలంగాణ - సిద్దిపేట

పదవ తరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ 2023 ఫలితాలలో సిద్దిపేట జిల్లా 99.45శాతం ఫలితాలతో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందని డిఇఓ శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 189 విద్యార్థులు అడ్వాన్సు సప్లమెంటరీ ఎస్ఎస్ సి పరీక్షలు రాయగా, బాలు రు124, బాలికలు 65 మంది ఉన్నట్లు తెలిపారు. వీరిలో బాలురు 123, బాలికలు 65 మంది ఉత్తీర్ణత పొందడం జరిగిందని, ఉత్తీర్ణత శాతం బాలురు 99.19, బాలికలు 100తో జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవడం జరిగిందని తెలిపారు.

12వ వార్డులో 84 మంది దరఖాస్తు

నవతెలంగాణ-చేర్యాల

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బిసి కులవృత్తులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం పథకంలో భాగంగా చేర్యాల పట్టణంలోని 12 వ వార్డులో 84 మంది దరఖాస్తు చేసుకున్నట్లు ఆ వార్డు కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీష్ గౌడ్ తెలిపారు.శుక్రవారం కౌన్సిలర్ అధికారులతో కలిసి లబ్ధిదారుల ఇండ్ల వద్దకు వెళ్లి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ తమ వార్డులో అధికంగా నాయి బ్రాహ్మణులు, విశ్వబ్రాహ్మణులు, రజకులు ఉన్నారని వారందరికీ ఈ యొక్క పథకాన్ని వర్తింపజేసి ఆర్థికంగా సహకరించాలని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, మంత్రి తన్నీరు హరీష్ రావు లను కోరారు.

తిమ్మాపూర్ గ్రామంలో కొనసాగుతున్న అంటరాని తనం

దశాబ్ది ఉత్సవాలలో సహపక్తి భోజనాలకు దూరమైన దళితులు

నవతెలంగాణ జగదేవపూర్

దళితులపై కుల వివక్షను చూపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిడబ్ల్యుజెఎస్ జిల్లా అధ్యక్షులు జంగం రాజలింగం ఐడి జేఏన్ రాష్ట్ర కన్వీనర్ మంద జనార్ధన్ అన్నారు. శుక్రవారం జగదేవపూర్ మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామాన్ని డిడబ్ల్యుజేఎస్, ఐడిజెఎన్ ఆధ్వర్యంలో దళితులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిమ్మాపూర్ గ్రామంలో గల 68 కుటుంబాలపై వివక్షను చూపుతూ అంటరాని వారిగా అవమాన పరుస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డి డబ్ల్యూ జే ఎస్ జిల్లా అధ్యక్షులు రాజ లింగం, ఐ డి జే ఎన్ రాష్ట్ర కన్వీనర్ జనార్ధన్ డిమాండ్ చేశారు. దేశానికి స్వతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్న ఇంకా దళిత కుటుంబాలకు అవమానాలు తప్పడం లేదని అందుకు నిదర్శనమే తిమ్మాపూర్ గ్రామ సంఘటన అన్నారు. ఇలాంటి వివక్షను కొనసాగిస్తున్న వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో ఈ గ్రామంలో దళితులకు దేవాలయ ప్రవేశం లేదంటూ గ్రామానికి చెందిన కొందరు పెద్దలు ఇలాంటి సంఘటనలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నాటి జగదేవ్‌పూర్ ఎస్ఐ సహకారంతో దేవాలయ ప్రవేశం చేయించడం జరిగిందని గుర్తు చేశారు. మరల ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా గ్రామంలోని మిగతా కులస్తులకు అవగాహన కల్పిస్తూ దళిత కుటుంబాలకు దేవాలయ ప్రవేశం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో



డిడబ్ల్యూజేఎస్ గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ ప్రధాన కార్యదర్శి శివదాసు సలహాదారులు కృష్ణమూర్తి, కార్యదర్శి స్వామి, సోషల్ మీడియా కన్వీనర్ రామస్వామి ,జిల్లా నాయకులు చంద్రం, నర్సయ్య, సంపత్, శరత్ ,సాగర్, కరుణాకర్, శ్రీకాంత్ , కుమార్ ,కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు బాలకిషన్, గ్రామ యువకులు, గ్రామస్తులు మహిళలు వివిధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

తూంకుంట నర్సారెడ్డికో హఠావో కాంగ్రెస్ బచావో

డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు

నవ తెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటి నుంచి సిద్దిపేట జిల్లా లోని కాంగ్రెస్ పార్టీలో కోవర్ట్‌గా పని చేస్తూ, పార్టీని సర్వనాశనం చేసే విధంగా వ్యవహరిస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ భవన్ ముందు నిరసన వ్యక్తం చేసి, పీసీసీకి, ఏఐసీసీకు పిర్యాదు చేశామన్నారు. గత సర్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గజ్వేల్ నుంచి పోటీచేసి, కేసీర్‌కు అమ్ముడు పోయి ప్రచారం చేయకుండా, కనీసం పోలింగ్ భూతులో ఎజెంట్లను కూడా పెట్టకుండా కేసీర్ విజయానికి కారణమయ్యారన్నారు. . అనంతరం టీఆర్ఎస్‌లో చేరాడన్నారు. కొన్ని రోజుల తరువాత కేసీర్ సూచనల మేరకు మళ్ళీ కాంగ్రెస్ పార్టీలో చేరి, పార్టీలో నాయకుల, కార్యకర్తల మధ్య చిచ్చు పెడుతూ అంతర్గత కుమ్ములాటలకు కారణమవుతున్నారన్నారు. అంతే కాకుండా గత జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా పార్టీలో ఉన్న వాళ్లకు కాకుండా, అప్పటికప్పుడు తెరాస నుంచి పార్టీలోకి చేర్చుకుంటూ బి ఫామ్ ఇచ్చి కనీసం, అభ్యర్థుల వెంట ప్రచారం కూడా చేయాకుండా తెరాసకు సహాకరించాడన్నారు. జిల్లాలోని సిద్దిపేట నియోజక వర్గం, గజ్వేల్ నియోజకవర్గం నాయకులతో కలిసి జిల్లా ప్రెసిడెంట్ నర్సారెడ్డిని పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌కు వినతిపత్రం ఇచ్చారు.



ఈ కార్యక్రమంలో నాయకులు మీసం మహేందర్ యాదవ్, సంధబోయిన పర్శరామ్, శ్రీనివాస్ , పిల్లి బాబు, కల్లూరి నర్సయ్య ఉడుత జయంత్, బత్తిని గణేష్, ప్రశాంత్, కాలువ జగన్, మహేందర్, శేషు, ఉడుత వేణు, ఎల్లం, బాబు, రాజు,నాగరాజు, ముత్యం, శేఖర్, స్వామి,భరత్,రాకేష్,ఎల్లయ్య పాల్గొన్నారు.

సీఈఐఆర్ టెక్నాలజీతో ఫోన్ స్వాధీనం

నవతెలంగాణ-చేర్యాల

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను సీఈఐఆర్ టెక్నాలజీతో ఫోన్ స్వాధీనం చేసుకుని బాధితునికి శుక్రవారం చేర్యాల ఎస్ఐ యూ. భాస్కర్ రెడ్డి అప్పగించారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం చేర్యాల పట్టణానికి చెందిన బింగి శ్రీనివాస్ అనే వ్యక్తి తన వివో మొబైల్ ఫోన్ ను ఈ నెల 1 న పోగొట్టుకున్నారు. ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన వెబ్సైట్లో ఫోన్ యొక్క ఐఎంఈఐ నెంబర్ ను ఎంటర్ చేసి, బ్లాక్ చేశాడు. వెంటనే ఫోన్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్ కార్డు వేసుకోవడంతో, ఈ వెబ్సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం చేర్యాల పోలీసులకు చేరింది. సమాచారం అందుకున్న పోలీసులు ఫోన్ దొరికిన వ్యక్తి నుంచి ఫోన్‌ను స్వాధీనం చేసుకుని, పోగొట్టుకున్న వ్యక్తికి చేర్యాల పోలీస్ స్టేషన్‌లో అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ



ఎవరైతే ఫోన్ కోల్పోయిన వారు వెంటనే ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్‌ను నేరుగా బ్లాక్ చేయవచ్చని, తద్వారా కోల్పోయిన ఫోన్ ను తిరిగి తొందరగా పొందుతారని తెలిపారు

టీఎన్జీవో నూతన కమిటీల ఎన్నిక

నవ తెలంగాణ - సిద్దిపేట

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ సిద్దిపేట కలెక్టరేట్, సిద్దిపేట యూనిట్ ఎన్నికలు శుక్రవారం జిల్లా అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శి కోమండ్ల విక్రమ్ రెడ్డి, కోశాధికారి అశోక్ అహ్మద్ , ఉద్యోగుల సమక్షంలో ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి, టీఎన్జీవోస్ జిల్లా సహాధ్యక్షుడు నిమ్మ సురేందర్ రెడ్డి తెలిపారు. సిద్దిపేట కలెక్టరేట్ అధ్యక్షునిగా బాలరాజ్, కార్యదర్శిగా నరేష్, సహ అధ్యక్షుడు ఎన్ ఎమ్ నగేష్, కోశాధికారిగా సుమన్ , సిద్దిపేట యూనిట్ అధ్యక్షులుగా మఠం శశిధర్, కార్యదర్శిగా పవన్ కుమార్, సహాధ్యక్షునిగా రామ్మోహన్ , కోశాధికారిగా శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శి కోమండ్ల



విక్రంరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ ఎంతో మహోన్నతమైన సంఘమని, ఆ సంఘం కోసం మనం ఎంత కష్టపడ్డా, ఎంత చేసినా కూడా సంఘానికి తక్కువని, ఖచ్చితంగా సంఘానికి అందరూ పని చేసి, వినయ విధేయతలతో మెలగాలని, నూతనంగా ఎన్నికైన వారిని అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట కలెక్టరేట్, సిద్దిపేట యూనిట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆన్ లైన్ లో పంటల వివరాలు నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-తొగుట

ఆన్ లైన్ లో పంటల వివరాలు నమోదు చేసు కోవాలని ఏఈఓ నవీన్ కుమార్ అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం వర్షాకాలంలో రైతులు సాగు చేసిన పంటల వివ రాలు ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని సూచిం చారు.వెంకట్రావు పేట క్లస్టర్ పరిధిలోని వెంకట్రావు పేట,చందాపూర్, జప్తి లింగారెడ్డి పల్లి,లింగాపూర్,



ఎల్.బంజేరు పల్లి గ్రామాల రైతులు అందరూ తాము సాగు చేస్తున్న పంటలని నమోదు చేసుకోవాలని కోరారు.పంటల వివరాలు నమోదు చేసు కుంటే పంటలు పండించిన అనంతరం విక్రయిం చేందుకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండ వన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు ఉన్నారు.

నూనె వెంకటేష్ యాదవ్‌ను పరామర్శించిన నాయకులు



నవతెలంగాణ-మర్కుక్

అఖిల భారత యాదవ సంఘం మహాసభ ములుగు మండలాధ్యక్షులు వెంకటేష్ యాదవ్ కు శుక్రవారం తెల్లవారుజామున మాతృ వియోగం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మర్కుక్ జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ, రామ చంద్రం యాదవ్, ఎంపీటీసి ఫోరం మర్కుక్ మండలాధ్యక్షులు రాజమైన కృష్ణ యాదవ్‌లు వెంకటేష్ యాదవ్ పరామర్శించారు. వారి వెంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి బాబు యాదవ్, యాదవ సంఘం నాయకులు రవీందర్, యాదవ్, మహేష్, సంతోష్, తదితరులున్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



నవ తెలంగాణ-దౌల్తాబాద్

జూలై మూడవ తేదీ తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత కుటుంబాలను జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి పబ్బా మాధవి, వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు పబ్బ అశోక్ గుప్తలు పరామర్శించారు. బాధితులను పరామర్శించి వారిలో తాజా మాజీ ఎంపీటీసీ మధ్యల స్వామి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సూరంపల్లి ప్రవీణ్ కుమార్, పులిమామిడి మాజీ సర్పంచి రాజగోపాల్, మండల మెకానిక్ సంఘం అధ్యక్షుడు జక్కుల స్వామి, కుమ్మరి స్వామి, సీనియర్ జర్నలిస్టు శంభు లింగంలు ఉన్నారు.

మంత్రిని కలిసిన కురుమ సంఘం నాయకులు



నవతెలంగాణ-చేర్యాల

కురుమల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు అన్నారు. చేర్యాల మండలం లోని ఆకునూరు గ్రామానికి చెందిన యూత్ నాయకుడు సందబోయిన వెంకటేష్ ఆధ్వర్యంలో కురుమ కులస్తులు శుక్రవారం మంత్రి తన్నీరు హరీష్ రావును హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మెమొంటోను అందజేశారు.ఈ సందర్భంగా గ్రామంలోని కురుమ సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరగా త్వరలోనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కురుమ కులస్తుల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని మంత్రి అన్నట్లు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో కురుమ సంఘం నాయకులు శిగుళ్ల కనకయ్య, కడారి బాలయ్య, శిగుళ్ల కొమురయ్య, అమరగొండ కొండపోచయ్య, కడారి నర్సింహులు, అమరగొండ రాజు, అమరగొండ నరసింహులు తదితరులు ఉన్నారు.

ప్రమాదపుటంచున పాతబడి



నవ తెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం జనగామ గ్రామ ప్రభుత్వ స్కూలులో మన ఊరు మనబడి నిధుల కింద కొత్తగా పాఠశాల తరగతి గదులు నిర్మిస్తున్నారు. ఈ తరుణంలో శిథిలావస్థలో ఉన్న పాత భవనాలను కూల్చకుండా అలాగే ఉంచారు. ప్రస్తుతం అవి నెర్రలు భారీ కూలే దశలో ఉన్నాయి. అయినా అధికారులు పట్టించుకోవడంలేదు. ప్రస్తుతం వానాకాలం కావడంతో ఆ పాత స్కూళ్లను త్వరగా కూల్చివేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. మరి దీనిపై పై అధికారులు స్పందించి పాఠశాలల కూల్చివేతను మొదలుపెట్టాలని కోరుతున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

చందాలతో అంత్యక్రియలు



నవ తెలంగాణ-దౌల్తాబాద్

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మదర గళ్ళ రాములు వయస్సు(50) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం తెల్లవారుజామున సిద్దిపేట ఏరియా ఆసుపత్రిలో మృతి చెందాడు మృతుడికి నివాసం ఉండేందుకు ఇల్లు లేకపోవడం బాధాకరం కుటుంబ సభ్యులు మృతదేహాన్ని రోడ్డుపైన వేసి అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడికి భార్య రామవ్వ, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. అంత్యక్రియల కోసం స్థానిక సర్పంచ్ కలాలి చిత్తరిగౌడ్ అంతక్రియలకు ఆర్థిక సాయం చేశారు. అదే మాదిరిగా బాధితులు బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు

కాల్వ పనులు పరిశీలించిన మాజీ ఎంపీపీ



నవతెలంగాణ-నంగునూరు

మంత్రి హరీష్ రావు ఆదేశాల మేరకు నంగునూరు మండలంలోని ఘణపూర్ గుండా వాగవతలి గ్రామాలకు వెళ్ళుతున్న కాల్వ పనులను మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఘణపూర్ గ్రామంలో ఎల్డీ-10, ఆర్ఎం-2, కాలువ పనులు, పంపు హౌజ్ , డెలివరీ సిస్టమ్ పనులను ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ బస్వరాజు, డిప్యూటీ ఈఈ చంద్రశేఖర్, ఏఈ ఇర్ఫాన్, సూపర్ వైజర్ పబ్బతి రాంరెడ్డి, రంగు రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పంట వివరాలు నమోదు చేసుకోవాలి



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల పరిధిలోని ముబారస్ పూర్ గ్రామంలో 2023 వానాకాలం పంటకు సంబంధించిన పంట వివరాలను శుక్రవారం నమోదు వివరాల ప్రక్రియ చేపట్టామని వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. రైతులు పండించిన పంటను కొనుగోలు సమయంలో ఇబ్బంది కలుగకుండా జాగ్రత్త పడవచ్చని ఆయన తెలిపారు.

పంచాయతీ కార్మికులతో వెట్టి చాకిరి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాల్ స్వామి

నవ తెలంగాణ-మిరు దొడ్డి

మల్టీపర్పస్ పనులతో కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం వెట్టి చాకిరి చేయిస్తుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాల్ స్వామి అన్నారు. గ్రామపంచాయతీలో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన గ్రామపంచాయతీ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న సమ్మెలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్మికులు చేస్తున్న సమ్మెకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాల్ స్వామి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామపంచాయతీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని విమర్శించారు. మల్టీ పర్పస్ పనులతో కార్మికులను అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. పనికి తగ్గ వేతనం లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులు సమ్మె చేస్తున్న ప్రభుత్వం నేటికీ మొద్దు నిద్ర వీడడం లేదన్నారు. ప్రభుత్వం కార్మికులకు



అనుకూలంగా స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకుడు అంజయ్య కార్మికులు సురేందర్, రాము, దుర్గయ్య పలువురు పాల్గొన్నారు.

చాలీచాలని జీతాలతో కుటుంబాలు పస్తులు

గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.19500 చెల్లించాలి సమస్యల పరిష్కారం కోసం సమ్మె మరింత ఉధృతం

నవ తెలంగాణ - పటాన్‌చెరు

గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.19500 లు చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. పటాన్‌చెరు మండల పరిషత్ దుకాణాల సముదాయం ముందు జేఏసి అధ్వర్యంలో జరుగుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు నాగేశ్వరరావు మద్దతు తెలిపి మాట్లాడారు. గత 20,30 సంవత్సరాలుగా పని చేస్తున్న కారోబార్, బిల్ కలెక్టర్, అటెండర్, ఎలక్ట్రీషియన్, వాటర్ మెన్,పారిశుధ్య కార్మికుల డ్రైవర్స్‌కు కనీస వేతనం రూ.19500 లు చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ట్రెసరీ ద్వారా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రూ.8500 ల వేతనం ఇస్తున్నారన్నారు.గత రెండు నెలలుగా జీతాలు చెల్లించక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మే,జూన్ రెండు నెలలు గడిచినా రూ.1000 ల వేతనం ఇప్పటి వరకు అందలేదని అన్నారు. ముత్తంగి ఇస్నాపూర్ రుద్రారం, పాశ మైలారం భానూర్, ఇంద్రేషం, సుల్తాన్ పూర్, కిష్టారెడ్డి పెట్, అన్నారం,బొంతపల్లీ, గుమ్మడిదలలో కోట్లాది



రూపాయల ఆదాయం వున్న సబ్బులు,నూనెలు,టవల్స్, యూనిఫామ్ ఇవ్వడం లేదన్నారు.సమస్యల పరిష్కారం కోసం సమ్మెను మరింత ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్య క్రమం లో రాములు,బిక్షపతి, సుదర్శన్ గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలి

నవతెలంగాణ-రాయపోల్

మెడిసిటీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేడ్చల్ వారి ఆధ్వర్యంలో రాయపోల్ మండలం ఏల్కల్ గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సర్పంచ్ తౌర్రి శ్యామల కుమార్ సహకారంతో నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరం సర్పంచ్ శ్యామల కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నిరు పేద ప్రజలకు ఉచిత వైద్యయ శిబిరం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు పట్టణాలకు వెళ్లి అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు చేసి వైద్యం చేయించుకొనే స్తోమత లేని వారికి ఉచితంగా అన్ని రకాల పరీక్షలు నిర్వహించే మందులు పంపిణీ చేయడమే కాకుండా శస్త్ర చికిత్సలు కూడా అందించడం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి అవసరమైన మందులను ఉచితంగా అందజేస్తున్నారు. వివిధ విభాగాల్లో నిష్ణాతులైన డాక్టర్లు ఉచిత సేవలో భాగంగా శిబిరంలో పాల్గొని వైద్య



సేవలు అందజేస్తున్నారు. గ్రామంలో వైద్య పరీక్షలు నిర్వహించిన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు షీభ, పూజ, నందిత, లికిత్,ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో చేనేత కార్మికుడి మృతి

పలువురు ఆర్థిక సహాయం అందజేత



నవతెలంగాణ-కొండపాక

దుద్దెడ గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు బోల్లు మల్లేశం (58) అనారోగ్యంతో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడు. నిరుపేద నేత కార్మిక కుటుంబం కావడంతో గ్రామానికి చెందిన పలువురు నాయకులు, మార్కండేయ పద్మశాలి సమాజం సభ్యులు తమ ఔదార్యాన్ని చాటి అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేశారు. స్థానిక సర్పంచ్ ఆరెపల్లి మహదేవగౌడ్ రూ.5000/- , అనంతుల నరేందర్ రూ.3000/- లు మంచాల పెద్ద శ్రీనివాస్ రూ. 2000/-లు చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షుడు వడ్లకొండ మల్లేశం 25 కిలోల బియ్యంతో పాటు వారం రోజులకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేశారు. ఇదిలాఉండగా మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షుడు బోజ్జ మహదేవ్ సహా పాలక మండల సభ్యులతో పాటు కుల సమాజం సభ్యులు రూ. 11000/-ల వరకు నగదు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు వడ్లకొండ శ్రీహరి, ప్రధాన కార్యదర్శి చిలగాని శ్రీనివాస్, సభ్యులు బింగి వేణు, వైద్యుల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పరిశుభ్రత అందరి బాధ్యత

సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్



నవతెలంగాణ -సిద్ధిపేటరూరల్

పుల్లూరు గ్రామ పరిశుభ్రత అందరి బాధ్యతని సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలో సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ అవార్డు లో పుల్లూరు గ్రామం ఎన్నిక కావడం చాలా సంతోషం అన్నారు. అనంతరం ప్రతి వార్డులో తిరుగుతూ మురికి కాలువలు పారిశుద్ధ్యం లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు . గ్రామ పరిశుభ్రత అందరి బాధ్యత అని గ్రామాన్ని అభివృద్ధి దిశలో తీసుకెళ్తున్న మహిళలకు గ్రామ ప్రజలకు నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రమేష్ పంచాయతీ సెక్రెటరీ, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.